



# ప్రగతి పథంలో 16 వ డివిజన్

కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు చొరవ

స్థానికుల నుంచి ప్రశంసలు

8లో

నేటి దినపత్రిక
సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com




మంగళవారం 24, డిసెంబర్ 2024 8 పేజీలు



- కొత్త"ఏడాది"లో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి
- ఈ నూతన బ్రిడ్జితో ఆహ్లాదకర ప్రయాణం
- యుద్ధ ప్రాతిపదికన పనులు చేయాలి
- డైవర్షన్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించాలి
- బైపాస్, ప్రకాష్ నగర్ బ్రిడ్జిల మరమ్మత్తులు పూర్తి చేయాలి
- అన్ని డివైడర్స్ వంతెనలు ఆధునికరించాలి
- సమీక్ష సమావేశంలో మంత్రివర్యులు తుమ్మల

# ఖమ్మానికే మణిహారం

# "తీగల"వంతెన



**ఖమ్మం సూర్య బ్యూరో :** ఖమ్మం నగరంలో నిర్మిస్తున్న తీగల వంతెన ఖమ్మం గుమ్మానికి మణిహారంగా నిలుస్తుందని, యుద్ధ ప్రాతిపదికన ఈ నెలాఖరులోగా తుది హంగుల పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మాత్యులు "తుమ్మల నాగేశ్వరరావు"ఆదేశించారు. అండ్ బి శాఖ అధికారులు, తీగల బ్రిడ్జి నిర్మాణ సంస్థ అశోక బిల్డకన్ సంస్థ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం నగరం రాజధాని తర్వాత అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. మున్నేరు తీగల వంతెన అద్భుతమైన ఆకర్షణతో ఖమ్మానికి ల్యాండ్ మార్క్ కాబోతోందన్నారు. డిసెంబర్ 31-12- 2025 లోగా బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. అత్యాధునిక టెక్నాలజీతో అబ్బురపరిచే విధంగా నిర్మించిన తీగల వంతెనను కొత్త ఏడాదిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ వంతెనతో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగడంతో పాటు ఖమ్మం అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు.

2లో



2 లో..

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అధికారులు పూర్తిస్థాయిలో సహకరించి టీఎస-ఐపాస్, టీప్రైడ్ కింద అర్హమైన పరిశ్రమలకు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.సోమవారం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన టీఎస్ -ఐపాస్, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని అధికారులతో కలిసి నిర్వహించారు.

## నూతన సబ్ స్టేషన్ కొరకు స్థల పరిశీలించిన ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం లోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ సమీపంలో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు స్థలాన్ని సోమవారం ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి తాహసిల్దార్ నాగ భవాని , ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు దేవా నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈది గణేష్, రెడ్యా నాయక్, పోషాలు, బానోత్ రవి, సర్దార్, కాలే ప్రసాద్, రాందాస్, నాగేశ్వరరావు, శివ లాల్,ముచా సుధాకర్ సుదీప్, హనుమంతు, మూడు గణేష్, శివాజీ, కోటి, వెంకట్, రమేష్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్ వేణుగోపాల్

4లో

## అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి



డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మణెమ్మ..

3లో



7లో

## అగ్రరాజ్యంలో అగ్రగామి ఆటగాడుగా రోహన్

హర్షం వ్యక్తం చేస్తున్న కుర్నవల్లి గ్రామస్తులు

## ఖమ్మానికే మణిహారం "తీగల"వంతెన

మొదటి పేజీ తరువాయి



జనవరిలో అట్టహాసంగా ఈ బ్రిడ్జి ప్రారంభోత్సవాన్ని నిర్వహించేలా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఖమ్మం నగరంలోని సూర్యాపేట అశ్వరావుపేట ప్రధాన రహదారిలో 57/150 -58/400 రహదారిపై ఈ తీగల వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మహారాష్ట్ర నాసిక్ చెందిన ఎంఎస్ అశోక బిల్డకన్ సంస్థ 180.00 కోట్లతో ఈ బ్రిడ్జిని 24 నెలల కాలంలో శరవేగంగా నిర్మిస్తుందని మంత్రి కితాబు ఇచ్చారు. మొత్తం 16 ఫౌండేషన్లల్లో 12 ఫౌండేషన్లు పిఆర్ మరియు బెడ్ బాక్సులతో సహా పూర్తయ్యాయన్నారు. మిగిలిన పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. స్లాబ్ సెగ్మెంట్స్ నిర్మాణం పూర్తయ్యాయని మిగిలిన పనులన్నీ వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్ ని దారిమళ్లించేందుకు డైవర్షన్ రోడ్డును పాత వంతెనకు సమాంతరంగా నిర్మాణం చేపడుతున్నామని వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. డైవర్షన్ రోడ్డు పాత కాజ్ వే ని తారు రోడ్డు నిర్మించాలని మంత్రి ఆదేశించారు. వర్షాకాలంలో కూడా ట్రాఫిక్ నియంత్రణకు పాత వంతెనను వాడుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. నగరంలోని బైపాస్ రోడ్ లో గల ఆర్ అండ్ బి బ్రిడ్జ్, ప్రకాష్ నగర్ లోని వంతెన మరమ్మత్తులతో పాటు అన్ని వంతెనల మరమ్మత్తులు శరవేగంగా చేపట్టాలన్నారు. నగరంలోని అన్ని డివైడర్స్ మరమ్మత్తులు చేపట్టాలని అలాగే చిన్న పరిమాణంలో ఉన్న డివైడర్ల్ను పోలీస్ శాఖ సహకారంతో నిర్మించాలన్నారు. అన్ని వంతెనలు ఆధునికరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి తుమ్మల సూచించారు. ప్రజలకు మెరుగైన ప్రశాంతమైన ప్రయాణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి తుమ్మల సూచించారు.

## చెక్ బౌన్స్ కేసులో ఓ వ్యక్తికి ఆరు నెలలు జైలు శిక్ష

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ కోర్టు జడ్జి వి శివనాయక్ సోమవారం ఓ వ్యక్తికి చెక్కు కేసులో ఆరు నెలలు జైలు శిక్ష, రూ.5 లక్షలు జరిమానా విధించారు. వివరాల్లోకి వెళ్తే...కల్లెం వీరాంజనేయులు వద్ద రాంశెట్టి శ్రీను(ఐటీసీ ఎంప్లాయ్ సారపాక) రూ 5 లక్షల చెక్ హామీగా పెట్టి రూ. 5 లక్షలు తీసుకున్నాడు..ఆ చెక్ బ్యాంకులో వేయగా చెక్ బౌన్స్ అయింది. సదరు కల్లెం వీరాంజనేయులు కోర్టులో కేసు వేయడం జరిగింది. సదరుకోర్టులో వాదపవాదములు అనంతరం ముద్దాయి రామ్ శెట్టి శ్రీనుకు ఆరు నెలలు జైలు శిక్ష, రూ. 5,లక్షలు నష్టపరిహారం విధించారు. ఫిర్యాదు తరుపున ప్రముఖ న్యాయవాది ముత్యాల కిషోర్ కేసు వాదించడం జరిగింది.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి



కలెక్టర్ మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపనకు జిల్లా ఎంతో అనుకూలంగా ఉందని, దీంతో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలను స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. వారికి అన్ని రకాల అర్హతలుంటే త్వరిత గతిన అనుమతులివ్వాలని సూచించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా టీఎస్ -ఐపాస్, టీప్రైడ్ కింద పీఎం ఈజీపి, పీఎం ఎఫ్ఎంఈ, ముద్ర రుణాలు వంటి పథకాలు మరియు డీఆర్డీఏ ద్వారా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా పరిశ్రమలు స్థాపించాలన్నారు. టీ ప్రైడ్ పథకం ద్వారా 35% మరియు 45% సబ్సిడీ పొందవచ్చు అన్నారు.అలాగే టీఎస్ ఐ-పాస్ కింద పరిశ్రమలకు కావాల్సిన వివిధ అనుమతులు మంజూరు, పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో మినీ రైస్ మిల్ లు, చేపల పెంపక యూనిట్లు, ఆయిల్ ఫార్మ్, మేజ్ పరిశ్రమలు, కులవృత్తులకు చేయూత, రవాణా వాహనాలు తదితర పరిశ్రమంలో జిల్లా లో ఏర్పాటు చెయ్యాలని తద్వారా గిరిజనులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. అదేవిధంగా అశ్వాపురం భారజాల కర్మాగారం అణు జల ఉత్పత్తి అనంతరం మిగిలిన నీటిని వృధాగా వదిలేస్తున్నారని, ఆ నీటిలో ఎంతో పోషక విలువలతో కూడుకుని ఉంటాయి కాబట్టి ఆ నీటి ఉపయోగంతో మినరల్ వాటర్ ప్లాంటును స్థాపించడం ద్వారా స్థానిక గిరిజనులు అభివృద్ధి చెందవచ్చు అన్నారు. అదేవిధంగా కర్మాగారంలో ఫ్లై యాష్ ను ఉపయోగంతో ఇటుకల తయారీ పరిశ్రమలను నెలకొల్పటానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గిరిజనులకు అందించే రుణాల పైన అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి తిరుపతయ్య, ఐపిఓ పృథ్వి, జిల్లా ఫైర్ అధికారి క్రాంతి కుమార్, జిల్లా మైనింగ్ అధికారి దినేష్, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ డిపార్టెంట్ అధికారి రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### ఈ నెల 27, 28 తేదీల్లో రాష్ట్రవ్యాప్త టోకెన్ సమ్మె

### ఇల్లందు ఎంపీడీవో ఆఫీసులో సమ్మె నోటీస్ ఇచ్చిన గ్రామపంచాయతీ వర్కర్లు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27, 28 తేదీల్లో జరిగే రాష్ట్రవ్యాప్త టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సారంగపాణి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జటంగి వెంకన్న లు గ్రామపంచాయతీ కార్మికులను కోరారు. జిపి కార్మికులకు సంబంధించిన సమ్మె నోటీసు ను ఇల్లెందు ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చెత్త, చెదారం మధ్య పని చేస్తూ తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పల్లెలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతుంటే వారి సమస్యలను పరిష్కరించవలసిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. మున్సిపాలిటీలో, గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులు ఒకే పని చేస్తున్నప్పటికీ మున్సిపాలిటీలో జీవో నెంబర్ 60 ప్రకారం రూ 16,500 చెల్లిస్తుంటే గ్రామపంచాయతీ కార్మికులకు మాత్రం రూ 9,500 మాత్రమే చెల్లిస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వేతనాలు కూడా ప్రతి నెల చెల్లించకుండా నెలల తరబడి పెండింగ్ పెడుతున్నారని తెలిపారు. మల్టీపర్పస్ విధానం పేరుతో అనుభవం లేని పనులు చేయించడం వలన అనేక మంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఎలాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల జీతాలు చెల్లించుటకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, పదవీ విరమణ బెనిఫిట్ కింద 5 లక్షలు చెల్లించాలని, కార్మికులు మరణించినా, పదవీ విరమణ పొందినా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీలలో రాష్ట్రవ్యాప్త టోకెన్ సమ్మె కు పిలుపునివ్వడం జరిగిందని, ఈ టోకెన్ సమ్మెలో ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ కార్మికుడు పాల్గొని విజయవంతం చేసి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరావు, యూనియన్ మండల కార్యదర్శి తొగర సామేలు, నాయకులు కారంగుల కిరణ్, ఎగ్గి విజయ్, తాండ్ర కిరణ్, మోకాల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో మద్యం సిండికేట్ ఇష్టారాజ్యంగా అధిక రేట్లు



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందులోని మద్యం ప్రియులకు ఆర్థికంగా పలు ఇబ్బందులు కలిగిస్తున్నారని, మధ్యతరగతి,కార్మిక,కర్షకులకు మద్యం అందుబాటు ధరలో లేకుండా పోతుందని పోయిందన్నారు. అధికరేటు మద్యాన్ని మాత్రమే అమ్ముతున్నారని ఎమ్మార్పీ రేటుకి మద్యం రేట్లను అమలు చేయాలని బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్ తెలిపారు. ఒకవేళ తాగాలనుకుంటే తప్పనిసరిగా బెల్టు షాపులకు వెళ్ళాల్సిన పరిస్తితి కలిపిస్తూ అక్కడ కూడా మరింతగా మద్యం అధికారి అధిక రేట్లకు అమ్ముతూ పేదల రక్తం జలగలకన్న ఘోరంగా పీల్చుతున్నారన్నారు. ఇల్లందు బెల్టు షాపు వ్యాపారులు ఎమ్మార్పీ రేటుకి అమ్మాల్సిన సరుకును బెల్ట్ షాపు వ్యాపారాలు ఎమ్మార్పీ మీద రూ 20లు అదనంగా దోపిడీ చేస్తూ బెల్టు షాపులకు అమ్ముతున్నారు.ఆ బెల్టు షాపు లో మరో రూ 20లు అదనంగా అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బెల్ట్ షాపుల ద్వారా ఒక క్వార్టర్ కు రూ 40లు అదనంగా దోపిడీ చేస్తున్నారని అక్రమ సిండికేట్ కు ప్రభుత్వ,ఎక్సైజ్ అధికారిక అనుమతి ఇచ్చారా? లేక మామూళ్ల మత్తులో కనపడటం లేదా ఆయన ప్రశ్నించారు. ప్రజలను దోపిడీ చేయడానికి సిండికేట్ కు అనుమతి ఎవరిచ్చారని ప్రశ్నించారు.ఈ అక్రమ వ్యాపారంపై అక్రమ దోపిడీపై అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు స్పందించి ఆందోళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే , రోజూ ట్యాక్స్ చెల్లించే మద్యం ప్రియులపైన ఏ మాత్రం కరుణ ఉన్న అక్రమ సిండికేట్ పైన చర్యలు తీసుకోవాలని పట్టణబీజేపీ డిమాండ్ చేస్తుందన్నారు.

## తెలుగు ఖ్యాతిని దేశవిదేశాల్లో చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి పివి నరసింహారావు

### రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** భారత దేశ ప్రధానిగా తెలుగు ఖ్యాతిని దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి పి.వి. నరసింహారావు అనీ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత మాజీ ప్రధాని, బహుభాషా కోవిదులు తెలంగాణా ముద్దు బిడ్డ భారతరత్న, స్వర్గీయ పి.వి. నరసింహారావు 20 వ వర్ధంతి సందర్భంగా పాల్వంచ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం పాల్వంచ అయ్యప్పనగర్ లోని రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో పి.వి. చిత్ర పటానికి కొత్వాల తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పి.వి. నరసింహారావు ప్రధానిగా ఆర్థిక సంస్కరణలకు ఊతమిచ్చి, దేశాన్ని ప్రగతి పథంలో నడిపించా రన్నారు. పి.వి. ఆశయాలకను గుణంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, ఎల్ డిఎం కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, పట్టణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్, నాయకులు చింతా నాగరాజు, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, కాపర్తి వెంకటాచారి, హెచ్. మధు, కాపా శ్రీను, ఉండేటి శాంతివర్ధన్, బాషబోయిన అశోక్, మాలోత్ కోటి నాయక్, గంధం నరసింహారావు, కటుకూరి శేఖర్, బలగం కొండల రావు, వెంకట రత్నం, అజిత్, వేణు, దానియేలు, నరేష్ పాల్గొన్నారు.

## ఉప మార్కెట్ లొ తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని ఉప మార్కెట్ ను వరంగల్ విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. పత్తి కొనుగోలు దారుల వద్ద ఉన్న తూనిక కాటాలను పరిశీలించారు.అనంతరం వ్యాపారస్తులు కొనుగోళ్లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. వ్యాపారస్తుల వద్ద లైసెన్స్, జీఎస్టీ కి సంబంధించిన పత్రాలను తనిఖీ చేశారు. నిబంధన కనుగుణంగా పత్తి కొనుగోలు జరపాలని సూచించారు. మార్కెట్ ద్వారా ప్రభుత్వానికి వచ్చిన ఆదాయాన్ని మార్కెట్ సెక్రటరీ బజారు ద్వారా అడిగి నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి మనోహర్, మార్కెట్ సెక్రటరీ బజారు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి

**డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మణెమ్మ..**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ఐటీడీఏ అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు పనిచేయాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మణెమ్మ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అందుబాటులో లేకపోవడంతో యూనిట్ అధికారుల సమక్షంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో మారుమూల ప్రాంతాల నుంచి అర్జీలు సమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఆమె అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి ప్రతి యూనిట్ అధికారి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు. ఎక్కువ శాతం గిరిజన దర్బార్లో వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఆన్లైన్ చేయించుట కొరకు ,నిరుపేదలైన గిరిజనులకు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి స్వయం ఉపాధి పథకాల కొరకు, దీర్ఘకాలిక వ్యాధులపై వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక భృతి కల్పించుట కొరకు, సబ్సిడీ ద్వారా ట్రైకార్ రుణాలు ఇప్పించుట కొరకు, వ్యవసాయానికి సంబంధించిన కరెంటు, బోరు, మోటారు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉపాధి పొందడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, ఒంటరి మహిళ, వితంతు పెన్షన్లు ఇప్పించుట కొరకు, ఫాన్సీ, కిరాణా షాపుల రుణం ఇప్పించుట కొరకు,మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు దరఖాస్తులను సమర్పించారని ,గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలను ప్రత్యేకమైన రిజిస్టర్లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసి ,అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఆర్ సి ఓ గురుకులం నాగార్జున రావు, ఎస్ ఓ భాస్కరన్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏపీవో పవర్ ఏఈ మునీర్ పాషా,మేనేజర్ ఆదినారాయణ, హెచ్ఈఓ లింగా నాయక్,ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల, వివిధ శాఖల సిబ్బంది మమత, స్వాతి, మణికుమారి, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# మునగ ఆకుతో ఆరోగ్యం

**ప్రముఖ పర్యావరణ ప్రేమికుడు డాక్టర్ గోళ్ళ భూపతిరావు....**



**భద్రాచలం సూర్య (మేజర్‌న్యూస్)–** పర్యావరణ ప్రేమికుడు రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత లయన్ డాక్టర్ గోళ్ల భూపతి రావు, విజిలెన్స్ కమిటీ మెంబర్ ఎల్ వెంకటేశ్వర్లు, గ్రీన్ భద్రాద్రి మాజీ అధ్యక్షుడు రామిసెట్టి కృష్ణార్జున రావు, సంఘ సేవకుడు కడలి నాగరాజు ఆధ్వర్యంలో అత్యధిక పోషక విలువలు కలిగిన పికేయం మునగ రకాల మొక్కలు భద్రాచలం పట్టణం బ్రిడ్జి సెంటర్‌లోని ఉన్న ఆంజనేయ అభయాంజనేయ స్వామి పార్కు లో నాటారు. అనంతరం, డా,గోళ్ళ భూపతి రావు మాట్లాడుతూ మునగ ఆకులో ఎన్నో అనారోగ్యాలను నిరోధించ గల శక్తి ఉందని ముఖ్యంగా మనిషి ఆరోగ్యానికి కావలసిన ముఖ్యమైన పోషకాలు లభిస్తాయని, అంతేకాకుండా విటమిన్ సి, కాల్సియం, ప్రోటీన్ ఐరన్ అమెనో ఆసిడ్స్ కూడా ఉన్నట్లు ఆయనతెలియ చేశారు. భద్రాద్రి వాసులు ప్రతి ఇంటిలో ఒక మునగ మొక్కను పికెఏమ్ 1 రకంను నాటి నాణ్యమైన మునగ కాయలు మునగ ఆకులను రోజు వారి కూరలలో వాడుకొన వలసినదిగా కోరడమైనది. అమెరికా కెనడా దేశాలలో కూడా మునగ ఆకును పొడిచేసి కారం కలిపి ఆహారంలో ఒక భాగంగా వాడు చున్నారని ఆయన తెలిపారు.

# హెూంవర్క్ చేయలేదని విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడు..

**చెవుకు తీవ్రగాయం..**

**ఆందోళన చేపట్టిన తల్లిదండ్రులు..**



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** విద్యాబుద్ధులు నేర్పి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థుల పాలిట విలన్ లా మానవత్వం మరిచిపోయి హెూం వర్క్ చేయలేదని అతి పైశాచికంగా విద్యార్థిని చితకబాదిన సంఘటన మండల పరిధిలోని గండగులు పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి తీవ్రంగా గాయపడిన విద్యార్థి ఎదిరాజు రోహిత్ తల్లిదండ్రులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గండుగులపల్లి గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ గా పని చేస్తున్న గుర్రాల మారయ్య పదో తరగతి చదువుతున్న రోహిత్ హెూంవర్క్ చేయలేదని విద్యార్థిని చితక బాధడంతో చెవికి బలమైన గాయం అయ్యి చెవి నుండి తీవ్ర రక్తస్రావం అయ్యింది. విద్యార్థి ఆరోగ్యం క్షీణించడంతో విద్యార్థిని ఆసుపత్రిలో చేర్పించి వైద్యం చేయించారు. విద్యార్థి పరిస్థితి తెలుసుకున్న విషయం ఉపాధ్యాయుడు పాఠశాల నుండి పరారీ అయినట్లు తెలిపారు. అనంతరం విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, గ్రామస్తులు పాఠశాల ముందు ఆందోళనకు దిగి తమ కొడుకును తీవ్రంగా గాయపరిచిన ఉపాధ్యాయుడను విధుల నుండి తొలగించి ఉద్యోగం లేకుండా చేయాలని తీవ్ర ఆగ్రా ఆవేశాలకు లోనయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్ వలి కలగజేసుకొని ఉపాధ్యాయుడి తీరుపై సంబంధిత క్షేత్రస్థాయి అధికారులకు తెలియపరస్తానని తల్లిదండ్రులకు గ్రామస్తులకు నచ్చజెప్పడంతో తల్లిదండ్రులు గ్రామస్తులు ఆందోళనను విరమించుకున్నారు. గతంలో కూడా ఇదే ఉపాధ్యాయుడు పై పిల్లలను దండించిన ఆరోపణలు ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు.

# ప్రతి ఒక్కరు శాంతి మార్గంలో పయనించాలి

**కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య**



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణపరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య క్రిస్మస్ కేక్ చేసిన అనంతరం మాట్లాడుతూ ప్రపంచానికి శాంతిని అందించిన ఏసుక్రీస్తు జీవితంలో అనేక కష్టాలు నష్టాలు అవమానాలను భరించి మరణించిన తర్వాత ప్రపంచమంతా ఏసుక్రీస్తును భగవంతుని కుమారునిగా నేడు ప్రపంచ వ్యాప్తంగా విశ్వసిస్తుంది అనడానికి కారణం అతడు చూపించిన కారుణ్యము ,శాంతి, ప్రేమ ప్రధాన అంశాలని ఇవి ప్రతి మనిషి జీవితానికి జోడించుకునప్పుడు శాంతి, సౌరభం వెల్లివిరుస్తుందని , ప్రతి ఒక్కరు శాంతి మార్గంలో పయనించాలి అని సందర్భంగా వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో పి ప్రభాకర్ రావు, డాక్టర్ బి శ్రీదేవి, పి కృష్ణవేణి, డాక్టర్ బి నాగేశ్వర్‌రావు,పి వెంకటేశ్వర్లు,డాక్టర్ రాకేష్ శ్రీరామ, టి రాజు,బి సరిత, టీ సురేంద్ర కుమార్ ఎస్ ఈశ్వర్, డి వెంకటేశ్వర్లు,టీ శ్రీకాంత్,పి లక్ష్మణరావు వై సుజాత, ఎస్ కె ఇమామ్,ఎస్ కె రియాజ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వాలి






**అర్హులైన గిరిజనులకు పోడు పట్టాలు అందజేయాలి..**

**త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కూడ కల్పించాలి...**

**భారీ ర్యాలీ నిర్వహించిన ఆదివాసి గిరిజన సంఘాలు....**

**భద్రాచలం సూర్య (మేజర్‌న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీలకు ఆంక్షలు లేకుండ షెడ్యూల్ తెగ కుల ధ్రువీకరణ పత్రాలను ఇవ్వాలని, అదేవిధంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలి ఇచ్చి త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జాతీయ నాయకులు మాజీ ఎంపీ మీడియం బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపిఐ ఎం పార్టీ కార్యాలయం నుండి భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి పలు షరతులతో కూడిన మెమోరాండంను ఐటీడీఏ అధికారికిఅందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనోపాధి కోసం సతీష్ ఘడ్ ప్రాంతం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు వచ్చి 50 ఏండ్లుగా ఈ ప్రాంతంలో ఎటువంటి వసతులు లేకుండ జీవనం సాగిస్తున్న వలస ఆదివాసీల పట్ల గత సీఎం కేసీఆర్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి సర్కారు సవితి తల్లి ప్రేమను వలగబోస్తున్నాయని ఆయన విమర్శించారు. భారత రాజ్యాంగం ప్రకారం భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్క వ్యక్తి ఏ రాష్ట్రంలోనైనా తాను జీవించే హక్కు ఉందని ఆయన గుర్తు చేశారు. సగటు మానవుడికి ఉండే హక్కులను గుర్తించి వసతి సౌకర్యాలతో పాటు, షెడ్యూల్ తెగ సర్టిఫికెట్లు ఇవ్వాలనిఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సతీష్ ఘడ్ రాష్ట్రం నుండి వచ్చి 50 సంవత్సరాల క్రితం నుండి ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసీలకు 2021 వరకు షెడ్యూల్ తెగ కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చారాని, ఇప్పుడు షెడ్యూల్ తెగకు సంబంధించిన ఆదివాసీలకు షెడ్యూల్ తెగ సర్టిఫికెట్లు ఇవ్వకుండ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల పట్ల కుట్ర చేస్తుందని ఆయన విమర్శించారు. తమ సమస్యలు పరిష్కరించాలని గిరిజన జండా చేతిలో పట్టి పిల్లా, జిల్లా తేడ, లేకుండ చంటి పిల్లలతో సైతం వందలాది మంది ఆదివాసీలు తరలివచ్చి,ఆదివాసి గిరిజనుల నినాదాలతో ఐటిడిఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సున్నం గంగ,మడివి రమేష్, గౌరీ నాగేశ్వరరావు, కొమరం కాంతారావు,సిఐటియు నాయకులు ఎంబీ నర్సారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం స్వామి, కనితి సీత, కూసుం లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జెడ్ పి ఎస్ ఎస్,ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





**మణుగూరు సూర్య మేజర్ న్యూస్)–** పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రభుత్వ ఐటిఐ లో రూ 50 లక్షల అంచనా తో పాఠశాల మైదానం, ఐటిఐ లో సిసి రోడ్లు, ఆర్ఓఆర్వో వాటర్ ప్లాంట్, ప్రహరీ గోడ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కొరకు కొన్ని కోట్ల రూపాయలు వారి విద్య భవిష్యత్తు కొరకు ఖర్చు చేస్తుందన్నారు. తాను నియోజకవర్గంలో ఎమ్మెల్యే అయిన వెంటనే ఈ ప్రాథమిక పాఠశాలలో, ప్రభుత్వ ఐటిఐ లో మాట ఇచ్చిన ప్రకారంగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యలో అమలు చేసిన మెనూ ప్రకారంగా పోషకా ఆహారం అందించాలని, పాఠశాల, ఐటిఐ లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థుల పట్ల టీచర్స్ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అటువంటిది ఏదైనా తన దృష్టికి వస్తే తక్షణమే చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఐటిఐ లో నూతనంగా నిర్మిస్తున్న ఏటీసీ నూతనంగా నిర్మిస్తున్న బిల్డింగును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలకు హాజరైన తుళ్లూరి బ్రహ్మయ్య



**అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్)** మండలపరిధిలోని మల్లెల మడుగు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సామినేని సీతామహాలక్ష్మి దశదిన కర్మలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కమటం నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పర్వత నరేష్, రాగం మల్లయ్య, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి

### రూ 72,000 లు స్వాధీనం... ఆరుగురు అరెస్ట్




**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** – మండల పరిధిలోని బూరుగుగుంపు గ్రామ శివారులో ఉన్న అటవీ ప్రాంతంలో కొందరు పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు సోమవారం మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో పేకాట ఆడుతున్న ఆరుగురును అదుపులోకి తీసు కొని వారి వద్ద ఉన్న రూ 73,000 లను, 8 ద్విచక్ర వాహనాలను, ఆరు సెల్ ఫోన్ లను స్వాధీనపరచుకున్నట్లు స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. ఈ క్రమంలోనే ఈ సంఘటనకు సంబంధించి మరో ఆరుగురు పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు. ఈ దిశలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఎస్సై జలగం ప్రవీణ్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది, దమ్మపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బంజారాల ఆత్మీయ సమ్మేళనానికి రాజకీయరంగు తగదు



**బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్)**– మండలంలోని సారపాక గ్రామంలో నిర్వహించిన బంజారాల ఆత్మీయ సమ్మేలానికి రాజకీయ రంగు తగదని ఎల్‌హెచ్‌పి హెచ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి బర్మావత్ నవీన్ నాయక్, స్థానిక బంజారా నాయకులు సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయలకు అతీతంగా బంజారాల తలపెట్టిన ఆత్మీయ సమ్మేళనంలో రాజకీయ చేసి రానున్న ఎన్నికలలో తనకే పట్టం కడతారని మాజీ సర్పంచ్ ధారావత్ చందు నాయక్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. 30 ఏళ్లుగా సారపాక పంచాయతీని ఏలుతున్నానని చెప్పే చందు నాయక్ ఏనాడు లంబాడీల కష్టసుఖాలలో పాలుపంచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో మాటలతో యువతను విద్యార్థులను లంబాడ సమాజాన్ని నమ్మించి 30 సంవత్సరాలుగా నయవంచన చేసి ధార చందు నాయక్ కుటుంబానికి లంబాడీల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని, ఎన్నికల సమయంలో ఇటువంటి డ్రామాలు చేయడం చందు నాయక్ కొత్తవి కాదని ఇది లంబాడి సమాజానికి తెలిసిన విషయమేనని అన్నారు. లంబాడీలను రెచ్చగొట్టి చందు నాయక్ రాజకీయంగా లబ్ధి పొందాలనుకుంటున్నారని లంబాడి సామాజిక వర్గం ఎప్పటికీ విరుద్ధమే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి లక్ష్మణ్, బి నందన, మధు, శ్రీనాథ్, హరీష్, నాగేశ్వరరావు ,నరసింహారావు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)**– పట్టణపరిధిలోని మార్కెట్ ఏరియా లో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో సోమవారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ జి భాస్కర్ రావు, ప్రిన్సిపాల్ జి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి తన మేధస్సుతో భారత దేశ కీర్తిని ప్రపంచ గణిత శిఖరాల పై ఎగురవేసిన గొప్ప గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ అని, సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధికి గణిత శాస్త్రం మూల స్తంభం అని, ఆయన ఆలోచనలు ఫార్ములాలు అద్భుతమని, సంఖ్యలు కూడా మాట్లాడుతాయి అని నిరూపించిన గొప్ప మేధావి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గణిత అధ్యాపకులు డి సత్య ప్రసాద్, జి స్వాతి ని ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన గణిత ప్రదర్శనలు ప్రతి ఒక్కరిని విశేషముగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి స్వరూప, జి రమాదేవి, ఝాన్సీ, కే మహేశ్వరి, ఎస్ ప్రశాంతి, శ్వేత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

### సిఐటియు కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి

### డిడి వెల్ఫేర్ అధికారి మణెమ్మకు వినతిపత్రం అందజేత



**భద్రాచలంసూర్య (మేజర్ న్యూస్)**– గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ కాంట్రాక్ట్ వర్కర్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి డిమాండ్ చేశారు. ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఐటిడిఏ అధికారిని డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణమ్మ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎం.బి నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్నారని ఆయన ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడ అదే బాటలో నడుస్తుందని టిఆర్ఎస్ ప్రభుత్వము. కాంగ్రెస్ ప్రభుత్వము దొందు, దొందే అని ఆయన విరుచుకుపడ్డారు. పాలకుల విధానాలతో కాంట్రాక్ట్ కార్మికులకు ఒరిగినది ఏమీ లేదని స్పష్టమవుతుందన్నారు. గత ఐదు నెలలుగా వేతనాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న గిరిజన కార్మికులను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఇది సరైన విధానం కాదన్నారు. చాలీచాలని వేతనాలతో కాంట్రాక్ట్ కార్మికులు ఒక నెల జీతం లేకపోయినా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులలో ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు వెంటనే కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని లేనియెడల భవిష్యత్తులో సిఐటియు ఆధ్వర్యంలో సమ్మెకు దిగటానికి కూడా వెనకాడమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గద్దం స్వామి, నాగరాజు, సంఘం నాయకులు హరిలాల్, మంగమ్మ, ఈశ్వర్, సుబ్బయ్య, సావిత్రి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ వేణుగోపాల్





**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)**– ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి వాటికి పరిష్కార మార్గాలను అన్వే అన్వేషించాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సూచించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సైనిక్ పూరి రామాంజనేయ నగర్ కాలనీ వాసులు తమ కాలనీలో పల్లె ప్రకృతి వనం ఎదురుగా వున్న మూడు ప్లాట్లు గత 20 సంవత్సరాలుగా ఖాళీగా ఉండటం వల్ల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారాయవి అని, సదురు ప్లాటు యజమానులు గత 16 సంవత్సరాలుగా పట్టించుకకోకపోవడం వల్ల ఆ ప్లాట్లు అడవిని తలపిస్తున్నాయని తెలిపారు. అశ్వాపురం మండలం మల్లెల మడుగు గ్రామానికి చెందిన బేతంపూడి పూర్ణ గత 25 సంవత్సరాలుగా ఆశ వర్కర్ గా విధులు నిర్వహిస్తూ మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ కోర్సును పూర్తి చేసిందని, భద్రాచలం ఏరియా హాస్పిటల్ కో అప్రెంటిస్ పూర్తి చేసేందుకు అవకాశం కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి జిల్లా వైద్య శాఖ అధికారులకు పరిశీలించాలని సూచించారు. టేకులపల్లి మండలం బద్దుతండ గ్రామపంచాయతీకి చెందిన కత్తుల సురేష్ దరఖాస్తు చేస్తూ బద్దు తండా, కుంటల్ల రెండు గ్రామ పంచాయతీలో ఒకే రేషన్ షాపు 667 నెంబర్ తో నడుస్తున్నదని,బద్ధతండ గ్రామపంచాయతీలో ఎక్కువ రేషన్ కార్డ్స్ ఉన్నాయని, గత 14, 15 సంవత్సరాల నుండి ఐదు కిలోమీటర్ల దూరం కుంటల వెళ్లి రేషన్ బియ్యం తీసుకొస్తున్నామని, బద్ధతండ గ్రామపంచాయతీ ప్రజల కష్టాలు చూసి ఆదివాసీ నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకుని, కొత్త రేషన్ షాప్ మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును తగిన చర్యల నిమిత్తం పౌరసరఫరాల శాఖకు పంపించారు. చుంచుపల్లి మండలం త్రీ ఇంక్లైన్ గ్రామానికి చెందిన ధనలక్ష్మి డిగ్రీ వరకు చదువుకున్నానని, కుటుంబ సమస్యలు చాలా ఎక్కువగా ఉన్నాయని, తన ఆరోగ్య పరిస్థితి కూడా బాగోలేదని రామవరం మాత శిశు కేంద్రంలో ఏదైనా రాసే పని కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగిన చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పనా అధికారికి ఎండార్స్ చేశారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతినగర్ మూడవ వార్డులో నివాసం ఉంటున్న పేటేటి వెంకటేశ్వరరావు 34 సంవత్సరాల క్రితం సర్వే నెంబర్ 37/అ, 38/ఆ మింజు మీలే 469 చదరపు గజాల నివాస స్థలాన్ని కొనుగోలు చేసి స్వీయ అనుభవంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని గృహాన్ని నిర్మించుకొని ఉంటున్నానని, ఇంటి పక్కన 5-11-59 లో నివాసం ఉంటున్న సదరు వ్యక్తి తన ఇంటి స్థలంలో తన స్థలం ఉందని, ప్రతిరోజు మానసికంగా ద్వేషిస్తూ, వేధిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని, రిజిస్ట్రేషన్ దస్తావేజులు పరిశీలించి న్యాయం చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగిన చర్యలు నిమిత్తం పాల్వంచ తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వినియోగదారులుగా మోసపోవద్దు

### రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు శంకర్ లాల్ చౌరస్య.



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**– వినియోగదారులుగా మోసపోవద్దని జరిగిన నష్టాన్ని భరించాల్సిన అవసరం లేదని తిరిగి పొందే అవకాశం వినియోగదారులకు హక్కుగా చట్టం కల్పించబడిందని ప్రతి వినియోగదారుడు ఇది తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య అధ్యక్షులు శంకర్ లాల్ చౌరస్తా అన్నారు. మంగళవారం రోజున రాష్ట్ర వినియోగదారుల హక్కుల దినోత్సవం రోజున సంఘాల ప్రతినిధులు వినియోదారుల హక్కుల సంబంధించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గంటల తరబడి పని చేసి చెమట చిందించి సంపాదించి మోసగాళ్ల కోసం కాదు కదా వేలకు వేలు పోసి ఎంతో ఇష్టంతో కొనుగోలు చేసిన వస్తువు కొన్ని రోజులకే పాడవ డం ప్రకటనలో ఇచ్చిన ఫీచర్స్ ఆ వస్తువులో ఉండకపోవడం బట్టి అనేక సందర్భాల్లో వినియోధారణంగా మనం మోసపోతున్నామని ఇలా జరిగినప్పుడు లబోదివేమనే వారు ఎక్కువగా ఉంటున్నారని తెలిపారు. కానీ న్యాయం కోసం ఎంతమంది ముందు అడుగు వేస్తున్నారు అని ప్రశ్నించారు. మోసపోయిన తర్వాత ఏం చేయలేము ఏమో చేసిన ఫలితం దక్కదేమో అనే భావన చాలామంది లో ఉన్నదని వినియోదారునిగా ప్రశ్నించే హక్కు కూడా మనకు ఉంటుందని తెలిపారు జరిగిన నష్టాన్ని భరించాల్సిన అవసరం మనకు ఏమాత్రం లేదన్నారు. వినియోగదారునికి అన్యాయం జరిగినప్పుడు ఏం చేయవచ్చో తెలుసుకోవాల్సిన అవసరం మనందరికీ ఉందని పేర్కొన్నారు. చదువుకున్న మనం ఇప్పటికైనా వినియోగదాలను చట్టం తెలుసుకుని న్యాయం పొందాల్సిన అవసరం ఉందని ప్రతి పదిమందికి ఈ విషయంపై అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ ప్రకటనలో స్టేట్స్ ఆఫీస్ బేరర్స్ చైర్ పర్సన్ గౌరీ శంకర్, స్టేట్ సెక్రటరీ జనరల్ ఏ. వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన ఆర్డీవో



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

ఇంద్రమ్మ ఇళ్ల సర్వే పెనుబల్లి మండలంలో కొనసాగుతుంది. ప్రజా పాలన దరఖాస్తుల్లో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను వివరాలను ఆన్లైన్లో పొందుపరిచి పంచాయతీ కార్యదర్శులు సర్వే చేస్తున్నారు. ఉప్పల చిలక గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేని కల్లూరు ఆర్డీవో రాజేంద్ర గౌడ్ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలను సలహాలను తెలియజేశారు. వీలైనంత త్వరగా సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# టాక్సీ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

పెనుబల్లి మండల టాక్సీ డ్రైవర్స్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రామాల నాగభూషణంని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా అన్నపరెడ్డి రవికుమార్, సభ్యులుగా మల్లెల సాయి, బెజవాడ సురేష్, ఆనంతోజు రామాచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నాగభూషణం మాట్లాడుతూ యూనియన్ నియమ నిబంధనలకు కట్టుబడి ఐక్యతతో బాధ్యతను నిర్వర్తిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గాయం తిరుపతిరావు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం ...

మధిర సూర్య మేజర్ న్యూస్

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం మధిర మండలం కృష్ణాపురం గ్రామం వద్ద చోటు చేసుకుంది. మృతి చెందిన వ్యక్తిని సిరిపురం గ్రామానికి చెందిన వేమిరెడ్డి కిషోర్ రెడ్డి గా గుర్తించారు. గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టగా కిషోర్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి తన పోలీసు సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఇందిరమ్మ ఇళ్ళు మోడల్ హౌస్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**-ఇందిరమ్మ రాజ్యంలో పేదల కల సహకారం అయితుంది**

**-10 ఏళ్ల కేసీఆర్ పరిపాలనలో పేదలు ఇళ్ళు లేక అనేక ఇబ్బందులు పడినారు**

వైరాసూర్యమేజర్ న్యూస్:ు

కెసిఆర్ రాక్షస పాలన నుంచి తెలంగాణ రాష్ట్రం ప్రజలు విముక్తి పొంది. ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇల్లు పేదల చిరకాల స్వప్నం ఈరోజు నుంచి నెరవేరబోతుంది.. దాంట్లో భాగంగానే వైరా నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ళు మోడల్ హౌస్ లను నిర్మిస్తున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.ఈ మోడల్ హౌసింగ్ చూసే ప్రతి ఒక్క నిరుపేద కుటుంబం ఇళ్లను నిర్మించుకోవాలని ఈ మోడల్ హౌస్ యొక్క ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని బట్టి ఒక ఇంటి నిర్మాణం ఉంటుందని ఆ ఇంటి నిర్మాణం మీ అనుకూలంగా ఆ బడ్జెట్లో పూర్తయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వ విధివిధానాల రూపొందించి ఈరోజు మోడల్ హౌస్ ను స్థానిక మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం నందు నిర్మించడం జరుగుతుంది. దాన్ని ప్రజలు సందర్శించే ఆ యొక్క మోడల్ ను మీ చిరకాల స్వప్నమైన ఇంటి కలను నెరవేర్చుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను... ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజాశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ నీటి సంఘం అధ్యక్షులు దొడ్డ పుల్లయ్య, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బీసీ సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, పణితి శ్రీను, మల్లు రామకృష్ణ, కన్నెగంటి హుస్సేన్, దర్న రాజశేఖర్, ఏదునూరు శ్రీను, ఇటుకల మురళి, పఠాన్ జాన్, తదితరులు పాల్గొన్నారు.





# ప్లాస్టిక్ కవర్ల అమ్మకం దారుకు జరిమానా





సూర్య ప్రతినిధి ఖమ్మం

ఖమ్మం నగరం 39 డివిజన్ శివాలయం బజార్ లో ని కంచర్ల కిషోర్ షాప్ నందు సోమవారం నగరపాలక అధికారులు ప్లాస్టిక్ రైడింగ్ చేయగా 50 కిలోల నిషేధించబడిన 120ం మైక్రాన్స్ లోపు ఉన్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ దొరకడం జరిగినది, దీంతో ఆ యజమానికి 10,000 పెనాల్టీ విధించారు. ఇంకా ఎవరి దుకాణం లో అయినా నిషేధించబడిన సింగిల్ యూస్ ప్లాస్టిక్ ఉన్న యెడల జరిమానా విధించబడునని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. ఈ రైడింగ్ లో శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య శానిటరీ ఇన్స్పెక్టర్ కలకోట మల్లయ్య బంగారి ,ఫణి కుమార్ దుర్గాప్రసాద్ రమేష్, రాంబాబు జవాన్లు డి ఆర్ ఎఫ్ టీం పాల్గొనడం జరిగినది.

# ప్రార్థించే పెదవుల కన్నా ,సాయం చేసే చేతులు మిన్న

**-రోటరీ క్లబ్ ఆధ్వర్యంలోవైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురకు ఉచిత ఏకరూప దుస్తులు పంపిణీ**



వైరాసూర్యమేజర్ న్యూస్:ు

ప్రార్థించే పెదవుల కన్నా, సాయం చేసే చేతులు మిన్న అని ,స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి యల్. నవీన జ్యోతి తెలిపారు.సోమవారము స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బాలురుకు ఉచిత ఏకరూప యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త ,రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ కాళ్ల ఫౌండేషన్ చైర్మన్ శ్రీ కాళ్ల పాపారావు. మాట్లాడుతూ ,విద్యార్థులు ఎల్లప్పుడూ అందరు మంచిని కోరుతూ ,తమ కుటుంబ సభ్యులతో కలిసి ఉన్నప్పుడు అన్ని మంచి అలవాట్లు వస్తాయని తెలుపుతూ , తాము అందించే ఏకరూప దుస్తులు ధరించి సంతోషంగా చదువును కొనసాగించాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులు తమ గ్రామంలో ఎవరైనా వికలాంగులు ఉన్న కండ్లు కనబడక బాధపడుతున్న వారు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైరా పట్టణంలోని వైష్ణవి ఫుడ్స్ అండ్ మిల్క్ చైర్మన్ శ్రీ ముత్తాడ మురళీధర్. మాట్లాడుతూ, తమ సంస్థ ద్వారా సమాజానికి చేతనేంత సాయం చేస్తామని తెలిపారు. ఖమ్మం జిల్లా రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఎన్ రవీందర్. మాట్లాడుతూ, వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సహాయం చేయటం చాలా సంతోషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ జిల్లా అధ్యక్షులు సుధాకర్ రావు. ప్రముఖ వ్యాపారవేత్త పసుమర్తి రంగాం—వు. ప్రముఖ రొటేరియన్ భూషణ్ రావు. వైష్ణవి ఫుడ్స్ మేనేజర్ రామా రావు తదితరులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఉచిత ఏకరూప యూనిఫామును పంపిణీ చేయడం జరిగింది. తదనంతరం కళాశాల నుంచి రోటరీ క్లబ్ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ కాళ్ల పాపారావు కి మురళీధర్ కి చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచింగ్ ,నాన్- టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# దరిపల్లి కళాశాలలో ఘనంగా నేషనల్ మ్యాథమెటిక్స్ డే వేడుకలు

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



శ్రీనివాస రామానుజన్ జన్మదినం, నేషనల్ మ్యాథమెటిక్స్ డే సందర్భంగా దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, డేర్ పాలిటెక్నిక్ కళాశాల నందు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు సైన్ టీటా, కాస్ టీటా, టాన్ టీటా, కాట్ టీటా, సెక్ టీటా కోసెక్ తీటా బృందాలుగా ఏర్పడి క్విజ్ లో పాల్గొన్నారు.దరిపల్లి విద్యాసంస్థల అధినేత ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి శ్రీనివాస రామానుజన్ అంతటి వారు కావాలని ఆకాంక్షించారు.ఈ క్విజ్ పోటీలో విన్నర్ గా ఎంపికైన కోసెక్ తీటా టీం జోష్న, ప్రదీప్, నవదీప్ సభ్యులను రన్నర్ గా ఎంపికైన కాస్ తీటా టీం సౌమ్య, కిషోర్, సుమంత్ సభ్యులను దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ డాక్టర్ శిరీష, కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, మ్యాథమెటిక్స్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నవీన్, ఎన్సిసి కోఆర్డినేటర్ రవి, బీటెక్ అకడమిక్ ఇంచార్జ ప్రియాంక, ప్లేస్మెంట్ ఆఫీసర్ సతీష్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్.కె హమీదుల్ల, ఎన్ఎస్ఎస్ , యుబిఏ కోఆర్డినేటర్ ప్రవీణ్, వివిధ విభాగాల అధిపతులు రవికుమార్, రమేష్, పుల్లయ్య, కళ్యాణ్, కళాశాల టెక్నికల్ స్టాఫ్ విద్యాసాగర్, సోమశేఖర్, మౌనిష, లక్ష్మణ్, త్రివేణి, లక్ష్మీ ప్రసన్న , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ సందర్భంగా చీరలు పంపిణీ చేసిన ఫాదర్ శౌరి



ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:- మండల పరిధిలోని బనిగండ్లపాడు ఆర్.సి.యం చర్చ్ విచారణ గురువులు ఫాదర్ కొప్పుల. శౌరి ఆధ్వర్యంలో సోమవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా 50 మంది పేద క్రైస్తవ లకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులు విచారణ గురువులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాజీ ప్రధాని పివి జయంతి వేడుకలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి వేడుకలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వి వియ్యం బంజర సెంటర్లోని గాంధీ విగ్రహం వద్ద పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రధానిగా, వివిధ శాఖల మంత్రిగా పీవీ నరసింహారావు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనేక సంస్కరణలో ప్రవేశపెట్టి ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలపడంలో ధనవంతు బాధ్యతలు నెరవేర్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, బొర్రా కోటేశ్వరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, వంగ నిరంజన్, మల్లెల రాజా, గోదా చెన్నారావు, చలమాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

ఒక యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన పెనుబల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పెనుబల్లి మండలం గ్రామానికి చెందిన సంభోజు శివ శంకరాచారి అనే యువకుడు అనారోగ్య సమస్యలతో ఒంటరితనమును భరించలేక జీవితం పై విరక్తి చెంది తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో బలవన్ మరణానికి పాల్పడ్డాడని స్థానికుల కుటుంబ సభ్యులు తెలియజేశారు. వియ్యం బంజర ఎస్సై వెంకటేష్ ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## మాజీ వార్డు సభ్యురాలు అనారోగ్యంతో భూలి మృతి..

**-భాగ్యనగర్ తండా కాంగ్రెస్ కమిటీ నివాళులు అర్పించారు..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి కారేపల్లి డిసెంబర్23)మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామపంచాయితీ మాజీ వార్డ్ సభ్యురాలు శ్రీమతి బానోత్ భూలి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నది సాయంత్రం నాలుగు గంటల సమయంలో మృతి చెందినరాని తెలుపుటకు చింతిస్తున్నాము.వారి మృతికి ప్రగాఢ సంతాపన్ని తెలియజేస్తూ,వారి ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థిస్తూ,కుటుంబ సభ్యులకు భాగ్యనగర్ కాంగ్రెస్ కమిటీ తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని పివి నరసింహారావు వర్ధంతి వేడుకలు

**-పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**



ఖమ్మం (సూర్య బ్యూరో):

భారత మాజీ తొమ్మిదవ ప్రధాని పాములపర్తి వేంకట నరసింహారావు 20 వ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పి.వి.చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, పాములపర్తి వేంకట నరసింహారావు ఒక న్యాయవాదిగా, భారతదేశానికి తొమ్మిదవ ప్రధానమంత్రిగా 1991 నుంచి 1996 దాకా పనిచేశారన్నారు. బహుభాషావేత్త, రచయిత ఈ పదవిని అధిష్టించిన మొదటి దాక్షిణాత్యుడు, ఒకే ఒక్క తెలుగువాడు అని తెలిపారు.భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకున్న వ్యక్తి అని,1957 లో శాసనసభ్యుడిగా రాజకీయజీవితం ఆరంభించిన పి.వి రాష్ట్రమంత్రిగా, ముఖ్యమంత్రి గానే కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి ప్రధానమంత్రి పదవిని చేపట్టాడన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలో తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తికాలం పాటు నడిపించడం ఆయన ఘనకార్యం అని అన్నారు.1957 లో మంథని నియోజక వర్గం నుండి శాసనసభకు ఎన్నికవడం ద్వారా పీవీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి పదవీ రాజకీయాల్లోకి అడుగుపెట్టాడనీ, ఇదే నియోజకవర్గం నుండి వరుసగా నాలుగు సార్లు శాసన సభ్యునిగా ఎన్నికై, 1962 లో మొదటిసారి మంత్రి అయ్యాడన్నారు. 1962 నుండి 1964 వరకు న్యాయ, సమాచార శాఖ మంత్రి గాను, 1964 నుండి 67 వరకు న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి, 1967 లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, 1968-71 కాలంలో న్యాయ, సమాచార శాఖ మంత్రి పదవులు నిర్వహించాడన్నారు.ముఖ్యమంత్రిగా ఉండగా భూసంస్కారులను అమలుపరచెందుకు చర్యలు తీసుకున్నాడన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్.టియుసి,మహిళా,కిసాన్,మైనారిటీ అద్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య,కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు మద్దినేని రమేష్,కమతం రామక్రిష్ణ, జిల్లా ఓ బి సి సెల్, ఐ ఎన్ టి యు.సి ఉపాద్యక్షులు గజ్జెల్లి వెంకన్న,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,గజ్జి సూర్యనారాయణ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు కొట్టేముక్కల నాగేశ్వరరావు,నగర ఓ బి సి సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్,నగర కాంగ్రెస్ నాయకులు బోజెడ్ల సత్యనారాయణ, తూములూరి లక్ష్మి నరసింహరావు, చల్లా ప్రతిబారెడ్డి, లక్ష్మి,తిరుమలశెట్టి జయప్రకాష్ నాయుడు,బోయిన వేణు,బచ్చలికూర నాగరాజు,జెరిపోతుల అంజనీ కుమార్, భూక్యా సురేష్ నాయక్,వీరయ్య గౌడ్, రమణ, బండి నాగేశ్వరరావు, సరిత,బ్రహ్మారెడ్డి యాసబోయిన శ్రీశైలం తదితర నాయకులు పాల్గొన్నారు.

## కళావేదికకు స్థలం కేటాయించాలి

**-ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన కళాకారులు**



వైరాసూర్యమేజర్ న్యూస్::

వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ ను వారి క్యాంపుకార్యాలయంలో వైరా కళాకారులు కలిశారు నియోజకవర్గ కేంద్ర గా వైరా పట్టణం మునిసిపాలిటీగా ఖమ్మం జిల్లాలోనే కళాకారులకు పేరుగాంచి ఉన్నదని కళాకారులను ప్రోత్సహించే విధంగా కళా వేదిక నిర్మించాలని దానికి తగిన స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ స్థానిక కళాకారుల వినతి పత్రం అందజేశారు వైరా పట్టణంగతంలో రాష్ట్ర స్థాయి నాటికపోటీలు నిర్వహించిన చరిత్ర ఉన్నప్రాంతం గుర్తింపు పొందిందని ఎందరో కళాకారులుస్వాతంత్ర పోరాటంలో సైతం ఎందరో మన వైరాకళాకారులుతమ కళారూపాలతో పోరాటస్ఫూర్తిని కలిగి ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు స్థానిక శాసనసభ్యులు తమరు వైరాలో నిరంతర కళాప్రదర్శనలు నిర్వహించి వైరా ప్రాంత ప్రజలకు కళారూపాలను వీక్షించే సదవకాశాన్ని మరియు కళాకారులను ప్రోత్సహించే విధంగా కళావేదికను నిర్మించుటకు స్థలము మరియు భవనమును మంజూరు చేయించగలరని కోరారు ఈ కార్యక్రమం లో కట్టా కృష్ణార్జునరావు ఆధ్వర్యంలో స్థానిక కళాకారులు అయిన దాసరాజుకుటుంబరావు చల్లా కృష్ణారావు.సీ.హెచ్. వెంకటేశ్వ రరావు షేక్. పాషా పూర్ణకంటి రామారావు తల్లపరెడ్డి గోపాలకృషా ్ణరెడ్డివూరుకొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికార సంఘం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

ఖమ్మం జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో భాగంగా జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాజిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థల) శ్రీమతి పి శ్రీజ మేడం , జిల్లా అడిషనల్ రెవెన్యూ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి.. క్రిస్మస్ కేక్ కట్ చేసి సంబరాలను ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యేసు క్రీస్తు చూపిన ప్రేమ.. త్యాగం...ఈ సమాజానికి ఎప్పటికీ ఆదర్శమని అన్నారు. కరుణయుడు యేసు క్రీస్తు జననం గుర్తుగా జరుపుకునే క్రిస్మస్ పర్వ దినం... ప్రపంచవ్యాప్తంగా ఎంతో గొప్పదని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు అందరూ క్రిస్మస్ కేకును ఒకరికొకరు తినిపించి ఆనందంగా వేడుక చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి అరుణ మరియు జిల్లా డి.ఆర్.డి.ఓ సన్యాసయ్య ,మైనింగ్ ఏడి రావూరి సాయినాథ్, డి.ఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ కళావతిబాయి, ల్యాండ్ సర్వే ఏ.డి శ్రీనివాసరావు,డి.పి. ఓ శ్రీనివాస్, డి. ఈ.ఓ సోమశేఖర్ శర్మ, ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు మిషన్ భగీరథ జిల్లా అధికారిని పుష్పలత,ఆర్.అండ్.బి ఎస్. ఈ, శ్రీలత జిల్లా హౌసింగ్ ఈ ఈ. శ్రీనివాస్ జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం బాధ్యులు కొణిదేనా శ్రీనివాసరావు (బుల్లెట్ ) గుంటపల్లి శ్రీనివాసరావు జైపాల్, తాళ్లూరు శ్రీకాంత్ కోణార్ ఆయుష్ ప్రకాష్ వెంకన్న ఎర్ర రమేష్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా బాధ్యులు, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఖమ్మం జిల్లా బాధ్యులు, జిల్లా గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

# మామిల్లగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్**
ఖమ్మం జిల్లా స్థానిక మామిళ్లగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు ఈరోజు సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పిల్లలందరూ ఏంజెల్స్, శాంటా క్లాస్ దుస్తుల ధరించి ఎంతో అందంగా కనులు విందుగా కనబరిచారు . పిల్లల తల్లిదం డ్రులు ఎంతో ఆహ్లాదకరంగా ఈ కార్యక్ర మంలో




పాల్గొన్నారు. అలాగే క్రిస్టమస్ యొక్క ప్రత్యేకతను తెలియజేశారు. పిల్లలు వివిధ రకాల ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య , ఏజీఎం చేతన్ , ప్రిన్సిపాల్ నీరజ , ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి, ప్రైమరీ ఇంచార్జ్ రేణుక , ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ గీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి....

## -అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్ర మం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లు ప్రజల దరఖాస్తులు స్వీకరించారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బి. రవి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 77 నందు ఎకరం 20 గుంటల వ్యవసాయ భూమి తన తల్లి పేరు మీద ఉందని, ఆ భూమిపై తాను ఆధారపడి జీవిస్తున్నామని, 10 సంవత్సరాల క్రితం ఎన్టీపీసీ స్వాధీనం చేసుకుని జీవనోపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటివరకు ఎటువంటి ఉద్యోగం ఇప్పించలేదని, దరఖాస్తు పరిశీలించి నాకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డిఓకు రాస్తూ పరిశీలించి నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.రఘునాథ పాలెం మండలం భూడిదంపాడు గ్రామానికి చెందిన కే. శిల్ప ప్రజా పాలన కార్యక్రమం నందు దరఖాస్తు నెంబర్ 202438/499 ద్వారా ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేశానని, గ్రామంలో జరిగే సర్వేలో తన పేరు రాలేదని, ఆన్లైన్లో పేరు వచ్చే విధంగా చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.సింగరేణి మండలం గంగారాం తండ గ్రామానికి చెందిన భూక్యా ఉషారాణి తాను బిఎడ్ చదివానని, సదరం సర్టిఫికెట్ లో వివరాలు తప్పుగా నమోదు అయ్యాయని, వాటిని సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన తుడుం బేబి తాము ఎస్సి కులానికి చెందిన వారమని, కూలి పని చేస్తూ జీవిస్తున్నామని, వ్యవసాయం నిమిత్తం సెంటు భూమి లేదని మా యందు దయతలిచి వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం తరపున భూమి సహాయం చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి అనంతరం తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ సందర్భంగా అదనపు కలెక్టర్ లు ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, తదితరులు తెలిపారు.

# అగ్రరాజ్యంలో అగ్రగామి ఆటగాడుగా రోహన్

## -హర్ష వ్యక్తం చేస్తున్న కుర్నవల్లి గ్రామస్తులు

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**
అగ్రరాజ్యం అమెరికాలో ప్రవాస భారతీయుడికి అరుదైన ఘనత దక్కింది.అగ్ర రాజ్యంలో అగ్రగామి ఆటగాడుగా యన్నం రోహన్ అవార్డులను గెలుచుకున్నాడు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామానికి చెందిన భారతీయ అమెరికన్ అయిన యన్నం శ్రీనివాసరెడ్డి, పద్మ దంపతుల ప్రథమ కుమారుడు యన్నం రోహన్ డ్రైవర్ డెల్ బాయ్స్ హై స్కూల్ సొకేర్ లో న్యూ జెర్సీ రాష్ట్రంలో అమెరికా ఇంటర్మీ డియట్ కాలేజీ స్థాయిలో అగ్ర ర్యాంక్ ఫుట్బాల్ ఆటగాడిగా మోస్ట్ వ్యాల్యుబుల్ ప్లేయర్ -2024, బెస్ట్ డిఫెన్స్ ప్లేయర్,థర్డ్ ఇయర్ వర్సిటీ అవార్డులను గెలుచుకున్నాడు.అగ్రరాజ్యంలో అగ్రగామి ఆటగాడుగా బహుమతి గెలుచుకోవడం వెనక తన తల్లిదండ్రుల కృషి ఉందని రోహన్ తెలిపాడు.అమెరికాలో కుర్నవల్లి గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు అవార్డులను గెల్చుకోవటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.








# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి...

## -ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయా దేవి
## -ఓటర్ జాబితా సవరణ పారదర్శకంగా చేపట్టాలి
## -ఓటర్ సవరణ జాబితా 2025 పై సంబంధిత అధికారులతో సమీక్షించిన ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కలి ్పంచాలని ఎలక్టోరల్ రో ల్ అబ్జర్వర్ బి. బాలమాయా దేవి అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో ఓటర్ సవరణ జాబితా 2025 పై ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయాదేవి, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఓటర్ సవరణ జాబితా 2025 పై జిల్లాలో చేపడుతున్న చర్యలను అదనపు కలెక్టర్లు, అధికారులు వివరించారు.ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయా దేవి మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో నూతనంగా నమోదవుతున్న వారి వివరాలను ర్యాండంగా చెక్ చేయాలని సూచించారు. ఓటర్ జాబితాకు సంబంధించి వచ్చిన ప్రతి అభ్యంతరం, క్లెయిమ్ ను పూర్తి స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఓటర్ జాబితా నుంచి ఓటు తీసే సమయంలో స్పష్టమైన సమాచారం, కారణాలు ఉండాలని, ఓటర్ జాబితా సవరణ 2025 పూర్తి పారదర్శకంగా జరగాలని, ప్రతి కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, జిల్లాలో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా సందర్భంగా ఫారం 6, 6ఏ, 7, 8 దరఖాస్తులు 21 వేల 274 రాగా, ఇప్పటివరకు 18 వేల 192 దరఖాస్తులు పరిష్కరించామని, 2 వేల 977దరఖాస్తులు తిరస్కరించగా, 105 పెండింగ్ లో ఉన్నాయని, నవంబర్ నెలలో నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ రోజులలో జిల్లాలో మొత్తం 1181 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, తహసీల్దార్లు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జానీ మేస్త్రి ని పరామర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు



**కల్లూరు డిసెంబర్23(సూర్య న్యూస్):**
కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు షేక్ జానీ (మేస్త్రి) ఇటీవల అనారోగ్యం కారణాలతో తిరువూరు బాలాజీ మల్టి స్పెషాలిటీ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని హాస్పిటల్ కి వెళ్ళి పరామర్శించిన కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులుఏనుగు సత్యంబాబు ,లక్కినేని కృష్ణ,మైనార్టీ నాయకులు తురబ్ అలీ, రాజబోయిన శీను, తోట సుబ్బారావు, ప్రవీణ్ పట్టణ కాంగ్రెస్ నాయకులు మండల, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 24 డిసెంబర్ 2024

# ఇల్లందులో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మిక పర్యటన

## – ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ , వైరింగ్,స్లాబు తదితర సామాగ్రి పరిశీలన
## – ఆసుపత్రి నూతన భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే తో కలిసి స్థల పరిశీలన



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం ఇల్లందు పట్టణంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేశారు. వర్షాకాలంలో వాటర్ స్లాబ్ నుండి లీక్ అవుతున్న విషయాన్ని తెలుసుకున్న కలెక్టర్ నిచ్చెన సహాయంతో ఆసుపత్రి పైకి ఎక్కి స్లాబ్ ను పరిశీలించారు. అదేవిధంగా కరెంటు వైరింగ్, మంచినీటి పైపులైన్ల ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిని ఒక మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. ఆస్పత్రి నిర్మించి చాలా సంవత్సరాలు గడవడం మూలంగా కొత్త ఆసుపత్రి నిర్మాణం కోసం స్థల పరిశీలన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నిర్మాణానికి సంబంధించిన అనుమతులతో పాటు నిధులు కూడా ప్రభుత్వం నుండి మంజూరు అయ్యాయని, స్థలం దొరికిన వెంటనే నిర్మాణాన్ని ప్రారంభించడానికి కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. మారుమూలలో ఉన్న ఇల్లందు ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని, పట్టణాల్లో చదివిన డాక్టర్లు మారుమూల ప్రాంతాలకు వచ్చి వైద్యం చేయాలంటే ముందుకు రావడంలేదని, ఒకవేళ ప్రజాసేవ చేయాలన్న ఉద్దేశంతో ముందుకు వచ్చే డాక్టర్లపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సబబు కాదని, ఒకవేళ నిజంగా తప్పు చేసి ఉంటే ప్రజాక్షేత్రంలో నిలదీయవచ్చునని అన్నారు. కలెక్టర్ వెంట డీసీఎంఎస్ డాక్టర్ రవి బాబు, ఇల్లందు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ రామ్ నివాస్, హెడ్ నర్స్ ఫర్జానా ఉన్నారు.



**–ఆసుపత్రి నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్**

ఇల్లందు పట్టణ కేంద్రంలో అత్యాధునిక హంగులతో కూడిన నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన స్థల పరిశీలన కోసం సోమవారం ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేశ్ వీ.పాటిల్ , డీఎంసి రవిబాబు పట్టణంలో సుడిగాలి పర్యటన నిర్వహించి నూతనంగా నిర్మించ తలపెట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి రహదారి, భద్రతా,తదితర అంశాలకు అనుగుణంగా దృష్టిలో ఉంచుకొని స్థల పరిశీలన చేసారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చంద్రబాను , ఇల్లందు ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ థమ్మాలపాటి వెంకటేశ్వర్లు, డా,హర్షవర్ధన్, డాక్టర్ మాధురి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి,బోళ్ళ సూర్యం,చిల్ల శ్రీనివాస్, అంకేపాక నవీన్,ఆజాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రగతి పదంలో 16వ డివిజన్

## –కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు చొరవ, –స్థానికుల నుంచి ప్రశంసలు



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
ఖమ్మం నగరంలో శివారు ప్రాంతంలోని 16 వ డివిజన్ దినదిన అభివృద్ధి చెందు తోంది. కార్పొరేటర్ మేడారపు వెంకటే శ్వర్లు చొరవ చూపుతున్నారు. ఆయన గెలిచిన నాటి నుంచి తాగునీరు, విద్యుత్, ఇతర స్థానిక సమస్యలపై దృష్టి సారించారు. సామాజిక సేవ కార్యక్ర మాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. చనిపోయిన కుటుంబాలకు రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ఇటీవల తీవ్ర విష ాదాన్ని ని ంపిన మున్నేటి వరదల సమయంలో సహా యక చర్యల్లో కార్పొరేటర్ తీవ్రంగా కృషి చేశారు.

**డివిజన్లో అభివృద్ధి:** శివాలయం నుంచి మున్నెటి వరకు రహదారి. పాత కాలనీకి రూ. 50 లక్షలతో రహదారులు. కొత్త కాలనీకి కోటి రూపాయలతో రోడ్లు, డ్రైన్లు. మూడో నెంబర్ రోడ్డుకు రూ.50 లక్షలు. 13వ నెంబర్ 1.80 కోట్లతో రోడ్లు, రూ 50 లక్షలు తో డ్రైన్లు. 750 మందికి పింఛన్లు. ఈ డివిజన్లో అత్యధికంగా పెన్షన్ లు వస్తున్నాయి. 50 మందికి డబుల్ బెడ్ రూమ్స్ అందజేశారు. శ్రీనివాస నగర్ నుంచి అగ్రహారం వరకు డబుల్ రోడ్, సెంట్రల్ లైటింగ్ కోసం రూ.18 కోట్లు ప్రతిపాదనలో ఉన్నాయి. హైవే రహదారిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో ఎగ్జిట్ పాయింట్ ఏర్పాటు చేశారు. రైల్వే అండర్ బ్రిడ్జి సగం అయింది. మిగిలినది వెంటనే పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**స్థానిక సమస్యలు లేకుండా చూస్తున్నారు, లింగం హనుమంతరావు, కిరాణా షాపు**



కార్పొరేటర్ గెలవగానే తాగునీరు విద్యుత్ ఇతర స్థానిక సమస్యలు లేకుండా పరిష్కారం కోసం ప్రణాళిక బద్ధంగా కృషి చేశారు. స్వేచ్ఛ వాతావరణం కల్పించారు. గొడవలు తగ్గాయి.



**అందరికీ అందుబాటులో ఉంటున్నారు, సత్యాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు**



కార్పొరేటర్ అందరికీ అందుబాటులో ఉంటు న్నారు. చనిపోయిన కుటుం బాలకు ఆర్థిక సాయం చేస్తున్నారు. మున్నేటి వరద బాధి తులను ఆదుకు న్నారు. మచ్చలేని నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు.

**పింఛన్లు ఇప్పించారు, మహేష్, స్థానికులు**



అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇప్పించారు. డబుల్ బెడ్ రూములు కూడా వచ్చేందుకు చొరవ చూపారు. స్థానికంగా గొడవలు లేకుండా ప్ర శాంత వాతావరణం కల్పించారు. పేదవాళ్ల బాధలు తెలుసుకొని ఆదుకు ంటున్నారు.చనిపోయిన కుటుంబాలను ఆర్థిక సాయం అందజేస్తున్నారు.

# శివాలయంలో అన్నప్రసాద వితరణ..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**
మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో సోమవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, మహా న్యాస రుద్రాభిషేకాలు, నాగ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. అబ్బుగూడెం గ్రామస్తులు గ్రామీణ వైద్యులు వడ్డే పోయిన చెన్నారావు, రమాదేవి దంపతుల కుమార్తె గాయత్రీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ చేశారు . ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ప్రతి సోమవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, అన్న ప్రసాద వితరణ చేసే భక్తులు 9959108107 ను సంప్రదించి ముందుగా పేరు నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

# ఘనంగా రైతు దినోత్సవం

## – ఆదర్శ రైతులకు ఘన సన్మానం



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్ ) –**
మండలంలోని అంజనాపురం గ్రామంలో గల జీ.కే.ఎఫ్ ఆగ్రో ఫారెస్ట్రీ కార్యాలయంలో రైతు దినోత్సవం సందర్భంగా, ఆదర్శ రైతులను సుబ్బిరామి రెడ్డి , గాదె నర్సి రెడ్డి, సక్రం ,లక్ష్మి ,రజియాలను, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతు గాదె నర్సి రెడ్డి మాట్లాడుతూ రైతు కుటుంబం నుంచి వచ్చిన చరణ్ సింగ్ ని స్మరించుకుంటూ వారు రైతులకు చేసిన సేవలకు గుర్తుగా ఆయన జన్మదినం డిసెంబర్ 23న కిసాన్ దివస్ జాతీయ రైతు దినోత్సవంగా భారత దేశంలో ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామని తెలిపారు. రైతు లేనిదే మనిషి లేడు, రైతే దేశానికి వెన్నుముక, రైతు అహర్నిశలు కష్టపడితే తప్ప మనం తినే కంచంలోకి అన్నం రాదు అని అన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా కడుపు నిండా అన్నం తింటున్నామంటే అది రైతు వల్లే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దేశాన్ని రక్షించే జవానులకు ఎంత ప్రాముఖ్యత ఉందో.. పట్టెడన్నం పెట్టే రైతన్నలకు కూడా అంతే ప్రాముఖ్యత ఉంది అని అందుకే జై జవాన్.. జై కిసాన్ అనే నినాదం యావత్ భారతవనిలో వినిపిస్తుందని రైతు గురించి కొనియాడారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో రైతు గురించి మరిన్ని ప్రోత్సాహక పథకాలను ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రజియా ,లలిత, జీకే ఎఫ్ బృంద సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మామిళ్ళ గూడెం శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవం వేడుకలు





**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**
శ్రీ చైతన్య మామిల్ల గూడెం పాఠశాలలో “జాతీయ రైతు దినోత్సవ” సందర్భ ంగా పాఠశాల సిబ్బంది రైతులను పాఠశాలకు ఆహ్వానించి జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులు రైతులను సాలువాను కప్పి పూల మొక్కలతో ఘనంగా సన్మానించారు మరియు రైతులతో ముచ్చటించారు ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఎ జి ఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ,డీన్ సైదు బాబు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ఉద్యోగులందరూ రక్షణ తో కూడిన ఉత్పత్తి సాదించాలి

## -కిష్టారం ఓ.సి నందు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో సెమి క్రిస్మస్ సంబరాలు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మండల పరిధిలోని కిష్టారం ఒసి నందు సోమవారము సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పి.ఓ కిష్టారం ఓ.సి శ్రీ యం.వి. నరసింహారావు హాజరై పతాక ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా పి.ఓ మాట్లాడుతూ భోగ్గు ఉత్పత్తి ద్వార రాష్ట్ర దేశ ఇంధన అవసరాలను దశాబ్ద కాలంగా తీర్చడంలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తు రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తోందని అన్నారు. ఉద్యోగులందరూ రక్షణ తో కూడిన ఉత్పత్తి సాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెమీ క్రస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పి.ఓ ఉద్యోగులందరికీ క్రస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం సతుపల్లి సెయింట్ జేమ్స్ చర్చి పాస్టర్ శ్రీ జార్జ్ క్లెమెంట్ ఉద్యోగుల ఉదేశించి శాంతి సందేశాని అందిచారు.ఈ కార్యక్రమంలో పి.ఓ కిష్టారం ఓ.సి. శ్రీ యం.వి నరసింహారావు , పి.ఈ



రమణ రావు , కాలరీ మేనేజర్ రామకృష్ణ , రక్షణ అధికారి గోపి కిషోర్ , ఏ ఐ టి యు సి యూనియన్ నాయకు శ్రీ కిషోర్ ఐఎన్టియుసి , నాయకులు బాలాజీ సంక్షేమాధికారి విజయ్ సందీప్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ లో వేడుకల్లో పాల్గొన్న :-ఎమ్మెల్యే రాందాస్ నాయక్

## -ఏసుక్రీస్తు జననం లోకానికి వెలుగు

## -గత 16 సంవత్సరాలుగా సెమీ క్రిస్మస్ నిర్వహించడం అభినందనీయం

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

ఏసుక్రీస్తు జననం లోకానికి వెలుగు అని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ అన్నారు. సోమవారం వైరాలోని ఆర్సిఎం చర్చి రోడ్ లో నేత్ర ఐ కేర్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రబోధించిన ప్రేమ మార్గంలో అందరూ పయనించాలని ఆ బాల యేసు అందరి హృదయాల్లో పుట్టాలని అన్నారు.. గత 16 సంవత్సరాలుగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.అనంతరం సెమీ క్రిస్మస్ కేకును కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ పువ్వాల దుర్గాప్రసాద్, రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ ,వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎదునూరి సీతారాములు, సిపిఎం పార్టీ నాయకులు



బొంతు రాంబాబు, సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు కంకణాల అర్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, దార్న రాజశేఖర్ పమ్మి అశోక్. మిట్టపల్లి కిరణ్, బోళ్ళ గంగారావు.పణితి శీను, పమ్మి తిరుమలరావు, సయ్యద్ అతావుల్లా. నల్లమోతు శీను.ప్రేమ్ తేజావత్ బాలమ్మ, మూకర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కారం కాదు.. ప్రేమ తత్వం కావాలి

## -విశ్వశాంతిలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

"కక్ష సాధింపు చర్యలు , ప్రతీకారం తీర్చుకోవడం వదిలి ప్రేమతత్వం పెంచుకోవాలి " అని ప్రబోధించిన జీసస్ సందేశం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం, ఆచరణీయమని విశ్వశాంతి స్కూల్ ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరావు అన్నారు.సోమవారం విశ్వశాంతి లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఆదర్శవంతమైన మహానుభావులలో జీసస్ క్రీస్తు ఒకరు అని కొనియాడారు.ఆయన సందేశంలో ప్రేమతత్వం, క్షమాగుణం అతి ముఖ్యమైనవి అని పేర్కొన్నారు .మనకు మన కుటుంబం పట్ల ఎలా ప్రేమ ఉంటుందో.. సమాజం పట్ల కూడా అదే ప్రేమ భావన కలిగి ఉండాలి.( నిన్ను నీ వలే నీ పొరుగు వారిని ప్రేమించు) అనే జీసస్ సందేశాన్ని గుర్తు చేశారు.తప్పు జరిగితే నీ కుటుంబంలో వారిని ఎలా క్షమిస్తావో ఎదుటివారిని కూడా అలాగే క్షమించడం ద్వారా వారిలో మంచి మార్పు వస్తుందని ఏసుప్రభు ప్రబోధించిన సందేశాన్ని గుర్తు చేశారు.తనను సిలువ వేస్తున్న వారిని ఉద్దేశించి ప్రభు ఇలా అంటారు..అతను అజ్ఞానంతో తెలియక చేస్తున్నాడు .. అతనికి మంచి మనసు ప్రసాదించు భగవంతుడా అని ప్రభువు చేసిన ప్రార్థనను ఈ సందర్భంగా ప్రస్తావించారు.ప్రేమ తత్వము ద్వారా సమాజంలో మార్పు



వస్తుందన్నారు .క్షమా భావన లేనందున సమాజంలో ప్రతీకార చర్యలు, కక్ష సాధింపు చర్యలు పెరుగుతున్నాయి. తద్వారా సమాజంలో అల్లర్లు, యుద్ధాలు, కోర్టు కేసులు, పోలీస్ కేసులు పెరుగుతున్న విషయం గుర్తు చేశారు. జీసస్ లో గల క్షమ, ప్రేమ గుణం వలన ఆయనకు ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఉన్నారు. మానవత్వపు విలువలు పెరగాలంటే ప్రేమ, క్షమ కలిగి ఉండాలనే జీసస్ సందేశాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. క్రిస్మస్ తాత వేషధారణ చేసిన చిన్నారులు చాక్లెట్లు పంచారు. ప్రభు గొప్పతనాన్ని తెలిపే నృత్యాలు , పాటలు, క్రిస్మస్ తాత వేషధారణలు ఆకర్షణగా నిలిచాయి.

# సిమెంటు రోడ్ల నిర్మాణానికి గ్రామానికి పెద్దయెత్తున నిధులు మంజూరు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి డిసెంబర్23) గ్రామానికి సుమారు 53 సిమెంటు రోడ్ల నిర్మాణానికి ఈ.జి.యస్ నుండి నిధులు మంజూరు. చేయించినందుకు గౌరవ ఎంఎల్ఏ రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ గారు మాట్లాడుతూ.. తిరుపతి రావు అనేక మార్లు మండల సిమెంటు రోడ్ల సమస్య అధికంగా ఉందని నిధులు కావాలని అడిగిన వెంటనే నువ్వు చేస్తున్నామన్నారు.తదుపరి మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని ఇమ్మడితో అన్నారు.ఈ సందర్భంగా ..ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ... మండల కేంద్రం(కారేపల్లి)అభివృద్దే నాధేయం అని అన్నారు.అడిగిన తడువుగానే సిమెంట్ రోడ్లను మంజూరు చేసినందుకు వైరా ఎమ్మెల్యేకి సింగరేణి మండలం తరపున కాంగ్రెస్ కార్యకర్తలు తరపున మా కృతజ్ఞతలు తెలుపుతున్నాము.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోగార శ్రీను. అదేర్ల రామారావు.అజ్మీరా హెమ్ల నాయక్.అజ్మీరా సురేష్ కు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కన్నుమూత

**సూర్యా ప్రతినిధి ఖమ్మం**



ఖమ్మం నగర పరిధిలోని 15 డివిజన్ కు చెందిన పూర్వపు అల్లీపురం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు వెనిగండ్ల సీతమ్మ (90) సోమవారం ఖమ్మం మమత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వయోభారంతో అనారోగ్య సమస్యలతో కన్నుమూశారు. ఈమె భర్త బుచ్చయ్య గతంలోనే కన్నుమూయగా ఈమెకు నలుగురు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు ఈమె 1995 నుంచి 2001 వరకు గ్రామపంచాయతీ సర్పంచ్ గా పనిచేశారు మృతదేనాన్ని పలు పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు సందర్శించి నివాళులర్పించారు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ నాయకులు పొదిల రవికుమార్ కొత్త సీతారాములు ముదిగొండ మండల పరిషత్ మాజీ అధ్యక్షులు సామినేని హరిప్రసాద్ స్థానిక కార్పొరేటర్ రావురి కరుణ వివి పాలెం ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు రావురి సైదుబాబు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# రేచర్ల వెంకటేష్ ఉషారాణి దాతృత్వం అభినందనీయం:-

## -మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**



రేచర్ల ఉషారాణి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రేచర్ల వెంకటేష్ వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఫిషరీస్ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థు లకు భోజనం అందించి, పాఠశాలకు నాలుగు కుర్చీలను అందిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ విద్యార్థులకు బొజనం వడ్డించిన అనంతరం మాట్లాడుతూ రేచర్ల వెంకటేష్ పాఠశాల విద్యా ర్థులందరికీ భోజనం అందించి పాఠ శాలకు భౌతిక వసతులు కల్పిం చడం నిజంగా అభినందనీయమని కొనియాడారు.వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ పాఠ శాలకు భౌతికవసతులు సమకూర్చి, పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించడం అనేది నిజంగా వారి దాతృత్వానికి నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రవ ంలో పిఆర్టియు ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెలిశెట్టి నరసింహారావు . జి మాధవరావు, డి సత్యనారాయణ, యలమద్ది వెంకటేశ్వర్లు , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అది రజని,మదినేని పాపారావు , మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత గ్రామాలను నిర్మించడానికి కృషి చేద్దాం

## -పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బాధ్యులు నరసింహారావు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** మానవ అక్రమ రవాణా లేని, బాల్యవివాహరహిత మరియు బాలలపై లైంగిక దాడులు లేని సురక్షిత గ్రామాలను నిర్మించడానికి అందరూ కలిసికట్టుగా సహకరించాలని పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు పిలుపునిచ్చారు. స్కోప్ ఆర్డి మై ఛాయిసెస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో తనికెళ్ల లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా అనేది నానాటికి పెరిగిపోతుందని , నివారించడానికి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలీసు వ్యవస్థ అక్రమ రవాణాన్ని నిర్మూలించడానికి ఆ నిరంతరం కృషి చేస్తు దని తెలిపారు. అక్రమ రవాణా దారులు వివిధ రకాల రూపాలలో నిత్యం మనకు కనిపించకుండా మన చుట్టూనే ఉంటారని కావున తెలిసిన వారిని తెలియని వారిని ఎవరిని కూడా గమనించాలని ఏ విధంగానైనా అక్రమ రవాణాకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి అతిపెద్ద మూడవ నేరంగా ఉందని తెలిపారు. బాల బాలికలు చదువు మీద దృష్టి పెట్టాలని, చెడు అలవాట్లు దూరంగా ఉండాలని పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని మంచి పరిజ్ఞానాన్ని అందించేవి పుస్తకాలు మాత్రమేనని తెలిపారు. అక్రమ రవాణా నిర్మూలించడానికి పోలీసు వ్యవస్థలో మానవ అక్రమ రవాణా వ్యతిరేక విభాగం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు అక్రమ రవాణా ద్వారా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని, అక్రమ రవాణా చేసిన తర్వాత వారిని బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి నెట్టడం , బలవంతపు వెట్టిచాకిరి వ్యవస్థ, అవయవాలను అమ్మడం అప్రమత్తంగా ఉంటూ అనుమానం వస్తే వెంటనే డయల్ 100 లేదా 1098 లకు తెలిపి సహాయం పొందవచ్చు అన్నారు స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత మాట్లాడుతూ బాల్య వివాహాలు అనేవి బాలల భవిష్యత్తును అంధకారం లోకి నెట్టివేస్తున్నాయని వాటిని రూపం ఆపడానికి అందరం కలిసికట్టుగా కృషి చేయాలని తెలిపారు. బాల్య వివాహాల వలన బాలికలకు అనేక రకాల మానసిక శారీరక రుగ్మతలు వస్తాయని బాలికలను ప్రోత్స హించి ఉన్నత చదువులు చదివిస్తే అన్ని రంగాల్లో రాణించి మహిళా సాధికారత అనేకళ సహకారం అవుతుందని అన్నారు .బాలబాలికలు ఆన్లైన్లో సెల్ఫోన్ అంత ర్జాలాన్ని వినియోగించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు బాలల లక్ష్యంగా ఆన్లైన్ దాడులు జరుగుతున్నాయని వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే సాంకేతిక పరిజ్ఞానం పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనవసరంగా వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్ లను లింకులను క్లిక్ చేయవద్దని కోరారు. సురక్షిత గ్రామ కార్యక్రమం ద్వారా బాలివివాహాలు లేని బాలలపై లైంగిక దాడులు లేని గ్రామాల్లో తీర్చిదిద్దడానికి ప్రయత్ని స్తున్నామని తెలిపారు ఆన్లైన్ మోసాల పట్ల సహాయం కోసం 19 30 నెంబర్ కు ఫోన్ చేయాలని కోరారుపారా లీగల్ వాలంటీర్ మాధవి లత మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా బాలలకు ఉచితంగా అందించే న్యాయ సహాయం, రాజీమార్గమే రాజమార్గమనే సిద్ధాంతాన్ని గ్రామాలలో విస్తృత ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత , పారా లీగల్ వాలంటీర్ మాధవి లత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండగ సందర్భంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబైన దేవాలయాలు



**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:-** మండల పరిధిలోని అన్ని దేవాలయాలలో క్రిస్మస్ పండగ సందర్భంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. బనిగండ్లపాడు గ్రామంలో ఆర్సీఎం చర్చి ను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. ఈ సందర్భంగా బనిగండ్లపాడు విచారణ గురువులు ఫాదర్ కొప్పుల. శౌరి మాట్లాడుతూ ఏసుప్రభు ఏరోసలేయం దేశంలో పశువుల పాకలో జన్మించిన సర్వోన్నతుడై ఈ లోకంలో ఉన్న పాప విమోచనం కోసం అవతరించి, లోక రక్షకుడుగా అవతారం ఎత్తిన గొప్ప దేవుడు ఏసుక్రీస్తు అని కొనియాడారు. తోటి వారిని ప్రేమించి ఉన్నదాంట్లోనే పేదవారికి సహాయం చేస్తూ మనుషుల మధ్య ప్రేమానురాగాలు కలిగి సుఖసంతోషాలతో పిల్లాపాపలతో సంతోషంగా జీవించాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లు నందిని పై దుష్ప్రచారం చేసిన బక్క జడ్సన్ పై చర్యలు తీసుకోవాలి

## -జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):** తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని పై దుష్ప్రచారం చేసిన బక్క జడ్సన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని మల్లు నందిని యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ఫేక్ ఐడీలు చేయించారని ఖమ్మంలో మల్లు నందిని కారు ని యూత్ కాంగ్రెస్ సభ్యులు అడ్డుకున్నారని దుష్ప్రచారం చేసిన వారిపై కఠిన చర్య తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ,ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే తగిన గుణపాఠం చెపుతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కార్యదర్శి జక్రిపోతుల అంజని కుమార్, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బెజ్జం బాలగంగాధర్, ఖమ్మం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహమూద్ నవాజ్, వైరా నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఇజ్జగాని సత్యం, ఖమ్మం పట్టణ నాయకులు కాటబత్తిని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి :-యర్రా బాబు



**వైరాసూర్యమేజర్ న్యూస్:-** ఈనెల 26 నుండి జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవాలను ఘనంగా జయ ప్రదం చేయాలని సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జి యర్ర బాబు పిలుపునిచ్చారు, వైరా డిసెంబర్ 23 భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 వసంతాల ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జి ఎర్ర బాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు సోమవారం వైరా సిపిఐ కార్యాలయం రజబ్ అల్లి భవన్ లో సీనియర్ నాయకులు ఎస్కే షరీఫ్ అధ్యక్షా తన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న యర్ర బాబు మాట్లాడుతూ భారతదేశంలో డిసెంబర్ 26 1925న కాన్పూర్ లో ఆవిర్భవించిన పార్టీ అనేక నిర్బంధాలను ఎదుర్కొంది బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మొదట జాతీయ పార్టీ సిపిఐ అని అన్నారు. దేశంలో భూ సంస్కరణ కోసం చేసిన పోరాటంలో అనేకమంది కమ్యూనిస్టు యోధులు సంవత్సరాల తరబడి జైళ్ళ లో నిర్బంధించబడినారు అని తెలిపినారు. తెలంగాణలో భూస్వామ్యలకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం నడిపి గెరిల్లా యుద్ధం చేసిన పార్టీ సిపిఐ అని అన్నారు. ఈ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టులు అశువులు బాషారు ఈ పోరాట ఫలితంగా తెలంగాణలో 10 లక్షల ఎకరాలు భూమి నిరుపేదలకు పంచబడినది నాటినుండి నేటి వరకు రైతులు కార్మికులు విద్యార్థులు యువకులు మహిళలు నిరుద్యోగులకు సంఘాలు పెట్టి వారి సమస్యల కోసం నిరంతరం పోరాడుతుందని వివరించారు. అటువంటి మహా చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీలో కార్యకర్తలుగా నాయకులుగా పనిచేయటం గర్వకారణంగా భావించాలని తెలిపినారు. ఈనెల 26 నుండి 2025 రాబోవు సంవత్సరం డిసెంబర్ 26 వరకు జరిగే పార్టీ శతవసంతాల ఉత్సవాలను గ్రామ గ్రామాన వాడ వాడ లా పెద్ద ఎత్తున నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు అందులో భాగంగా ఈనెల 26న శుక్రవారం ఖమ్మం లో జరిగే రెడ్ షర్ట్ ల వాలంటీర్ల కవాతును అనంతరం భక్త రామదాస్ కళాక్షేత్రంలో సమావేశం ఉంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గారపాట అశోక్,కొండ రమ క్రీష్ణా ,మెట కొండ, జివిఆర్,బండరుపల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వినతి పత్రం

## -అందించిన గిరిజన సంఘం నేతలు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మం జిల్లా గిరిజనుల అభివృద్ధి కొరకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కేంద్రంలో ఐటీడీఏను ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమ వారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ కు వినతి పత్రం అందించారు. అనంతరం తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాగా ఉన్న ఐటీడీఏ భద్రాచలం ప్రస్థానం జిల్లా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం విద్యా వైద్యం ఉపాధి కొరకు ఉపయోగపడట్లేదని, వెంటనే ఖమ్మంలో ఐటిడిఎ ను ఏర్పాటు చేయాలని అధికారులకు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వస్తే ఖమ్మంలో ఐటిడిఎ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి సంవత్సరం అవుతున్న గెలిచిన ఎమ్మెల్యేలు, మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వం ఉసే ఎత్తటం లేదని ఆందోళన చేశారు.

మార్చి బడ్జెట్ సమావేశాల లోగా ఖమ్మంలో ఐటీడీఏకు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని ఆయన తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మూడు గన్యా నాయక్, జిల్లా కమిటీ సభ్యులు హలవత్ నరసింహారావు, గుగులోత్ నరేష్ బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రం లో సరుకులు & కుర్చీలు పంపిణీ

## -చేసిన సాస్ ఇండియా సంస్థ



**వైరాసూర్యమేజర్ న్యూస్:-౦౦౦** సోమవారము సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి ఆధ్వర్య ంలో వైరా మునిసిపాలిటీ పరిధిలో శాంతి నగర్ అంగన్వాడీ కేంద్రం లో పిల్లల కోసం బేబీ చైర్స్, గర్భిణీ స్త్రీల కొరకు కుర్చీ లను ఏనుగు సుమన్ బాబు గారి పుట్టిన రోజు సందర్భంగా పంపిణీ చేయటం జరిగింది. అలాగే ఆ పరిసరాల్లో నివాసం ఉంటున్న క్యాన్సర్ పేషెంట్లకి నిత్యావసర సరుకులు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కల్లూరు యంపీఓ ఏనుగు సురేష్ బాబు మాట్లాడుతూ ఈ సంస్థ వారు అంగన్వాడీ కేంద్రం లో అవసరమైన వస్తువులు పంపిణీ చేయటం మరియు అవసరమైన వారికి నిత్యావసర వస్తువుల పంపిణీ అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు ఏనుగు శివ రాఘవ, సంస్థ ప్రతినిధులు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు, అంగన్వాడీ టీచర్లు, ఆయా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

**– వెల్ఫేర్ బోర్డులు అడ్వైజర్ కమిటీలను నియమించాలి**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

వెల్ఫేర్ బోర్డులో అడ్వైజర్ కమిటీ లను నియమించాలని భవన నిర్మాణరంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మూదం శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో పెనుబల్లి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల సమావేశం బిల్డింగ్ రంగం అధ్యక్షులు కొప్పుల గోవిందరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మూదం శ్రీనివాసరావు మాట్లాడుతూ, వెల్ఫేర్ బోర్డులో అడ్వైజరీ కమిటీలు నియమించాలని, భావన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డులో వెంటనే అడ్వైజరీ బోర్డు ఏర్పాటు చేయాలని, వాటిని కార్మిక సంఘాల నాయకులతో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మిక శాఖకు కార్మిక మంత్రిని నియమించాలని ఇందిరమ్మ ఇళ్లను స్థానికంగా ఉంటున్నటువంటి కార్మికులకే ఇచ్చి ఉపాధి కల్పించాలని కోరారు. వెల్ఫేర్ బోర్డు నష్టపరిహారాలను రెట్టింపు చేయాలని, ప్రమాద బీమా మరణానికి ఇచ్చే ఆరు లక్షల 10 లక్షల రూపాయలకు పెంచాలని అన్నారు. 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా ఐదు వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మికులను నష్టం చేసే చట్టాలను తీసుకొస్తుందని, లేబర్ కోడ్ ను కుదించాలని ప్రయత్నం చేస్తుందని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం సిఐటియు పోరాటాలకు సిద్ధం అవుతుందని డిసెంబర్ 31 నాటికి సభ్యత్వం పూర్తి చేయాలని కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు. సిఐటియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు చలమాల విటల్ రావు మాట్లాడుతూ, కేంద్ర,రాష్ట్ర,ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేయటానికి ప్రయత్నాలు తీవ్రంగా చేస్తుందని, వెల్ఫేర్ బోర్డు ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, పెండింగ్ ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కారం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పెనుబల్లి మండల నాయకులు కొప్పుల గోవిందరావు, దొంతు. మాధవరావు, ఏం. బుడ్డియ్య, ఎస్.సుధాకర్, పింగిలి చందు, దేశిని వెంకటేశ్వరరావు, చీపి వెంకటేశ్వరరావు, గుడిమెట్ల బాబు, తడికమళ్ళ చిరంజీవిపాల్గొన్నారు.

# విగ్రహాల మార్పు కాదు... అరుగ్యారంటీలను అమలు చేయాలి....



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్) :**

మండలం లోని నారాయణ పురం గ్రామం లో గల ఉద్యమ కాలంలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన తెలంగాణా తల్లి విగ్రహానికి సోమవారం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, రాష్ట్ర మాజీ విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు లు మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ఆరు వందల అబద్ధాలతో అధికారం లోకి వచ్చి గ్యారెంటీల అమలు తుంగలో తొక్కి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రవేశ పెట్టిన ప్రజాదరణ కలిగిన సంక్షేమ పథకాలు నిలిపి వేసి రాక్షస ఆనందం పొందుతూ విగ్రహాల మార్పు, అక్రమ కేసులు, పేదల, ఇళ్లు కూల్చివేతలు, కక్ష సాధింపులు తప్ప రాష్ట్రానికి చేసింది ఏమీలేదన్నారు. దేశంలోనే పెట్టుబడులలో తెలంగాణను మొదటి స్థానంలో నిలిపితే రాష్ట్రాన్ని అదో పాతాళానికి పంపి విధంగా అసమర్థ పాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, రైతు నాయకులు వేమూరి ప్రసాద్, మాజీ జడ్పిటిసి బానోతు కొండా , మండల కార్యదర్శి ఎం నాగేశ్వరావు, మండల నాయకులు కాకాని శ్రీనివాసరావు, పారా ప్రసాద్, ఎస్ సీ సెల్ నాయకులు గద్దల వెంకటేశ్వరరావు, కనకయ్య,మాజీ సర్పంచ్ జెర్రి పోతుల రవీంద్ర , కొనకంచి నాగరాజు వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**–ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు**




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను కాలయాపన లేకుండా అమలు చేయాలని సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటీలు అమల్లో పేదలకు గృహ నిర్మాణ పథకం వితంతువులు, వృద్ధులు వికలాంగులు పెన్షన్లు పెంపుదల ఊసే లేదన్నారు. డబల్ బెడ్ రూమ్ దళిత బంధు ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసీఆర్ ప్రభుత్వం ను. ఎన్నికల్లో ఓడించారని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్య ఇవ్వడం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. 60 డివిజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానాలు చేసి డివిజన్ అభివృద్ధి కోసం భవిష్యత్తు పోరాటాలకు మహాసభ నాంది కావాలని ప్రజా పోరాటాల లో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఖమ్మం అసెంబ్లీ పరిధిలో స్థానిక సమస్యలపై పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రం, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ. జబ్బార్, ఎస్.నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, షేక్ మీరా సాహెబ్, పార్టీ మండల కార్యదర్శులు భుక్యా శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, షేక్.నాగులు మీరా, బత్తిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు యూత్ కాంగ్రెస్ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని

**–జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూది మెట్ల వెంకట్ యూత్ కాంగ్రెస్ బృందం సోమవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా చావా శివరామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్ని అమలుపరుస్తూ ప్రత్యేకించి ఖమ్మం జిల్లాకు ప్రత్యేకంగా పాలేరు నియోజకవర్గం నికి ఎక్కువ నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడంలో ముందంజలో ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను యూత్ కాంగ్రెస్ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన అన్నారు. అనంతరం పిండిప్రోలు గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామంలోనీ పలు సమస్యల గురించి చావా శివరామకృష్ణ కి వివరించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని వారు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావూరి యాకోబ్ రావు దొడ్డ గురవయ్య షేక్ జానీ షేక్ సలీం జైల రషీద్ నజీర్ జాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో త్రివేణి







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు పాఠశాలను రంగురంగుల విద్యుత్ దీపా లతో రంగు కాగితాలతో నక్షత్రా లతో అలంకరించి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి త్రివేణి పాఠశాలలో అన్ని రకాల పండుగలు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తద్వారా సోదర భావం పెరుగుతూ ఉంటుంది అని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భగవంతుని నమ్ముట అన్నిటినీ సాధ్యం చేస్తుందని అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రిస్మస్ తాత, ఏంజిల్స్ వేషధారణ లో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి ఆటలు పాటలు నాటికల రూపంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పాస్టర్ ప్రసాద్ మాట్లాడుతూ పండుగలు అంటే ఉత్సవాలు కాదని అందులో ఉండే సారాన్ని తెలుసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా త్రివేణి సంస్థ లో పని చేస్తున్న ఆయాలు మరియు సెక్యూర్టీ సిబ్బంది అందరికి బట్టలు, గిఫ్ట్ ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ గారు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో పలు ప్రైవేటు మెడికల్ షాపుల్లో సర్వే నిర్వహిస్తున్న పి వై ఎల్- పి ఓ డబ్ల్యు నాయకులు

## -మెడికల్ దోపిడిని అరికట్టాలి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మెడికల్ దందాపై చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్ ఫీజుల దోపిడి అరికట్టాలని మరియు ప్రభుత్వ హాస్పిటల్ బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ పి వై ఎల్ – పి ఓ డబ్ల్యు కమిటీల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గత కొన్ని రోజులుగా సాగుతున్న ఉద్యమంలో భాగంగా సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న ప్రైవేట్ మెడికల్ షాపులకి వెళ్లి సర్వే నిర్వహించారు. మెడికల్ మాఫియా రాజ్యమేలుతుందని అన్నారు దీనిపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకురా పోవడంతో ఇష్ట రాజ్యాంగ మెడికల్ దందా దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు.జనరిక్, నాన్ జనరిక్ అనే తేడా లేకుండా ప్రైవేట్ మెడికల్ షాపుల నిర్వాహకులు మెడికల్ మాఫియా మరియు వైద్యులతో కుమ్మక్కై ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్న పరిస్థితి ఉందని వారు అన్నారు ఇప్పటికైనా డ్రగ్ కంట్రోల్ అధికారులు స్పందించి నిబంధనలు పాటించని మెడికల్ షాపులు, కెమిస్ట్ డ్రగిస్ట్ ఏజెన్సీలపై దృష్టిసారించి నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు లేని యెడల మెడికల్ మాఫియా పై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.ఈ సర్వేలో






పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.వి రాకేష్. పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల మంగతాయి. పి ఓ డబ్ల్యు డివిజన్ కార్యదర్శి ప్రతాపనేని శోభ పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు టి ఝాన్సీ పి వై ఎల్ నాయకులు తోటా రమేష్ పాల్గొన్నారు.

# గోమాతకు దహన సంస్కారాలు

## -మానవత్వం చాటుకున్న సత్తుపల్లి వాసులు.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక పాత సెంటర్ కాకరపల్లి వెళ్లే రింగ్ సెంటర్ వద్ద ఖమ్మం నుంచి అశ్వరావుపేట వైపు గా వెళు_న్న లారీ అతి వేగంగా వచ్చి అక్కడే రోడ్డు దాటుతున్న ఆవు దూడ ను బలంగా ఢీ కొట్టటంతో ఆవు దూడ అక్కడే మృతి చెందింది. అది చూసిన అక్కడి పలువురు వ్యాపారస్తులు ఆవు దూడను శాస్త్రీయ ప్రకారం మున్సిపాలిటీ వ్యాన్లో ఊరేగింపుగా బ్యాండ్ మేళాలతో తీసుకువెళ్లి దహన సంస్కారాలు చేసి మానవత్వం చాటారు . దీనికి కారణం సెంటర్లో సిగ్నల్స్ లేకపోవటం వలన కనీసం వారంలో వివిధ మూగజీవాల తో



పాటు మనుషులకు కూడా ప్రాణాలు పోయే విధంగా ప్రమాదాలకు నిలియంగా మారింది , ఇప్పటికైనా అధికారులు ట్రాఫిక్ పై నియంత్రణ వహిస్తే ప్రమాదాలు తగ్గుతాయి అని ప్రజలు వాపోతున్నారు.

# భూమి లేని పేదలకు ఒకే దఫా ఆర్థిక సాయం అందించాలి

## -వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి తాటి

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
భూమిలేని, నిరుపేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.12వేల ఆర్థిక సాయాన్ని ఒకే దఫా అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రకృతి విపత్తులు జాతీయ ఉపాధి హామీ పథకం సరైన రీతిలో అమలు కాకపోవడం తదితర కారణాలతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా౦న్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశం సోమవారం జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో తాటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని -నిలబెట్టుకోవడంలో జాప్యం చేసిందని ఇప్పుడు కూడా మొదటి దఫా ఆరువేలను డిసెంబర్ 28న ఖాతాల్లో జమ చేస్తామని చెబుతున్నారని అలా కాకుండా ఒకే దఫా రూ.12వేలు జమ చేయడం వల్ల పేదలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందన్నారు. ఈ పథకం లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి ఇంత వరకు విధి విధానాలను -రూపొందించలేదని వెంటనే విధి విధానాలను రూపొందించి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని -ఆయన డిమాండ్ చేశారు. వృద్ధాప్య పింఛన్లను నాలుగు వేల రూపాయలకు పెంచుతామని చెప్పినప్పటికీ ఏడాది గడిచిన దానిని ఇంత




వరకు పెంచలేదని దానిని కూడా కనీసం జనవరి మాసం నుంచి పింఛన్లను పెంపుదల చేయాలన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో ఒకట్రెండు మినహా మిగిలిన వాటి విషయంలో తీవ్ర జాప్యం చేస్తుందని కొన్నింటి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని తాటి ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను -నెరవేర్చక పోతే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని తాటి వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పగిళ్ల వీరభద్రం, వీరబాబు, చీనా, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సుగుణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన

## -వాసవి క్లబ్ నాయకులు,వివిధ పార్టీల నాయకులు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షులు మాటూరి శేషగిరిరావు,సుగుణ బేకరీ సుబ్రహ్మణ్యం తల్లి మాటూరి సుగుణ అనారోగ్య ంతో మరణించడం జరిగింది. ఆమె సంతాప సభ స్థానిక నేలకొండపల్లి వాసవి భవనంలో నిర్వహించడం జరిగింది.ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు స్నేహితులు సుగుణ చిత్రపటానికి పూలు పూలు చల్లిసంతాపం తెలిపారు. కుమారుడు సుబ్రహ్మణ్యం ను విమర్శించి సంతాప సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ డాక్టర్ నాగబండ శ్రీనివాసరావు,మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, నేలకొండపల్లి మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్,పట్టణ అధ్యక్షులు రేగూరి హనుమంతరావు, గేల్లా జగన్మోహన్రావు, తెల్లాకుల అశోక్,షరాబు పవన్,గరిన వెంకటేశ్వర్లు, యర్రా నాగేశ్వరరావు, అనుమల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



బి.ఆర్.అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసన గా మంగళవారం జిల్లా కేంద్రంలో చేపట్టే నిరసన కార్యక్రమం ను విజయవంతం చేయాలని కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియో జకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు కోరారు.మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కేంద్ర మంత్రి అమిత్ షా ను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం ఉదయం 10 గంటలకు సంజీవరెడ్డి భవన్ నుంచి జడ్పీ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కు నిరసన ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు.కావునా కార్యకర్తలు,వివిధ సంఘాల బాధ్యులు. అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ విలేకర్ల సమావేశంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని,బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బోయిన వేణు, మండల అధ్యక్షుడు ఎడవెల్లి నాగరాజు, సోమన బోయిన సాయి నవీన్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు.... ఖమ్మంలో నిర్వహించే కాంగ్రెస్ ర్యాలీకి పార్టీ నాయకులకు, శ్రేణులకు ఆహ్వానం

## – ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పిలుపు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై ఇటీవల పార్లమెంట్ లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా.. కాం గ్రెస్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపునిచ్చిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సి ఉదిగా ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, శ్రేణులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ జిల్లా కార్యాలయం ( సంజీవరెడ్డి భవన్) నుంచి జెడ్పీ సెంటర్ వరకు జరిగే నిరసన ర్యాలీకి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాల్సిందిగా కోరారు. అనంతరం నూతన కలెక్టరేట్ లో వినతిపత్రం సమర్పించే.. కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ మేరకు ఎంపీ రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం ఓ ప్రకటన వెలువడింది.

# ట్రాక్టర్ల దొంగలు అరెస్ట్...





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

ట్రాక్టర్ ట్రాలీ దొంగలను సోమవారం కూసుమంచి పోలీసులు అరెస్టు చేశారు. కూసుమంచి, నేలకొండపల్లి ఖమ్మం రూరల్, సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాక్టర్లు దొంగతనాలు చేస్తున్న వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద రెండు ట్రాక్టర్లు ఇంజన్లు ఏడు ట్రక్కులు స్వాధీన పరుచుకున్నట్లు కూసుమంచి సీఐ సంజీవ్ ఎస్ఐ నాగరాజు తెలిపారు.. సోమవారం కూసుమంచి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కూసుమంచి శివారులో గల కిషర్ కంకర మిల్లు వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా సూర్యాపేట జిల్లా మునగాల మండలం కొక్కె రేణి గ్రామానికి చెందిన నూక వీరబాబు, దాసరి నాగరాజు, దేవర శ్రీధర్, రెండు ట్రాక్టర్లు వేసుకొని వస్తున్న ముగ్గురు వ్యక్తులను ఆపి పరిశీలించగా వారి వద్ద రెండు ట్రక్కులను, ట్రాక్టర్ ఇంజన్ ను పట్టుకున్నారు... వారిని విచారించగా కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు ట్రక్కులను దొంగతనం చేశామని తెలిపారు. వారు దొంగతనం చేసిన టక్కులను కూసుమంచి మండలం చేగో మ్మకు చెందిన బొల్లం సైదులు నేలపట్ల గ్రామానికి చెందిన నూకల చిన్న సైదులకు అమ్ముతున్నట్లు తెలిపారు. ముగ్గురు కలిసి పథకం ప్రకారం ట్రాక్టర్ టక్కులను దొంగతనాలు చేస్తున్నారని తెలిపారు. నిందితులు నేరం చేశారని ఒప్పుకున్నారు. వారు దొంగతనం చేసిన ఒక్కొక్క ట్రక్కును 60 వేలకు అమ్మారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. నిందితులను పట్టుకున్న ఎస్సై నాగరాజు హెడ్ కానిస్టేబుల్ పి. వెంకటేశ్వర్లు కానిస్టేబుల్ శ్రీశైలం, రాంబాబు, గోపి, రమేష్ లను సీఐ సంజీవ్ అభినందించారు.. రివారు ్డలను అందించారు. ఈ సమావేశంలో తిరుమలాయపాలెం ఎస్సై జగదీష్, నేలకొండపల్లి ఎస్సై సంతోష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కప్ కు రాష్ట్ర స్థాయి జట్టులో నలుగురు ఎంపిక

## -ఖమ్మం జిల్లాలో రెండో స్థానం సాధించిన జట్టు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



జిల్లా అధికారులు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ పోటీలకు రాష్ట్ర స్థాయి పోటీలకు నేలకొండపల్లి మండలం నుంచి నలుగురు ఎంపికయ్యారు.ఈ నెల 30 న మహబూబునగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో జిల్లా జట్టు నుంచి నలుగురు ఎంపికయ్యారు.అందులో నేలకొండపల్లి మండలం లోని ప్రవీణ్ (చెరువుమాధారం), అజయ్, నవీన్(కొత్తకొత్తూరు), వినోద్ (నేలకొండపల్లి) లకు చెందిన యువకులు ఎంపికయ్యారు.కబడ్డీలో జిల్లా స్థాయిలో జరిగిన సీఎం కప్ పోటీలో పాల్గొన్న నేలకొండపల్లి జట్టు రెండో స్థానం దక్కించుకుంది.ఈ సందర్భంగా మండల క్రీడాకారులను సోమవారం అధికారులు అభినంది ంచారు.రాష్ట్ర స్థాయిలో కూడ నేలకొండపల్లి ప్రతిష్టను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి తహశీల్దార్' జె.మానిక్యా వ్,ఎంపీడీఓ యం.యరయ్య,మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ, మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు, సిపిఐ మండల కార్యదర్శి కర్నాటి భానుప్రసాద్,పిడీలు రామకృష్ణ,కే అన్నపూర్ణ ఉజ్వాల,రమాదేవి, పీఈటీలు ఎస్ ప్రశాంత్, గోపి,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

**ఖమ్మం రఘనాథపాలెం మండల పరిధిలోని దైవజనులందరి సహకారముతో**

# తెలంగాణ ప్రభుత్వం నిర్వహించు క్రిస్మస్ విందులో పాల్గొన్న మండల తహసిల్దార్







**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం రఘునాథపాలెం మండలం పరిధిలోని దైవజనులందరి సహకా రముతో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించు క్రిస్మస్ విందు వేడుకలలో తహసీల్దార్ కార్యాలయం రఘునాథపాలెం నుండి తహసీల్దార్ జి. లూథర్ విల్సన్ , నాయబ్ తహసీల్దార్ కె.మురళిదర్ , గిర్థవర్ ఎల్.ప్రవీణ్ , సర్వేయర్ డి.శివ తదితరులు పాల్గొన్నారు . తెలంగాణ గవర్నమెంట్ క్రైస్తవులను ప్రేమించి రఘునాథపాలెం మండల పాస్టర్ ఫెలోషిప్ ను గౌరవిం పీస్ట్ ప్రోగ్రాంను మండల తహసిల్దారి సమక్షంలో వి వెంకటాయపాలెం శిలోహు ప్రేయర్ మందిరం నందు పీస్ట్ కమిటీ అధ్యక్షతన వాక్యోపదేశకులు ఎం తిమోతి , మాసేన ఖమ్మం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మంద సంజీవరావు , చైర్మన్ వెగ్గలం ఇమ్మాను యేలు , ప్రెసిడెంట్ బోడ దానియేలు , వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ జగన్ అంతోటి , గౌరవ అధ్యక్షుడు నల్లగట్ల లాజరు , సెక్రటరీ కూరపాటి సామ్యూల్ , రఘునాథపాలెం మండల పార్టీ ఫెలోషిప్ ప్రెసిడెంట్ లింగాల జయరాజు , చైర్మన్ నందిపాటి అభిషేక్ , జనరల్ సెక్రెటరీ విజయ్ కుమార్ , ట్రెజరర్ జయరాజ్ , వైస్ ప్రెసిడెంట్ పల్లె పొంగు ప్రశాంత్ మరియు కమిటీ వారి సహకారంతో జరిగినది.

# సుగణ సేవలు మరవలేనివి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

వాసవి క్లబ్ సీనియర్ ప్రతి నిధి.... ఆర్యవైశ్య సంఘం నాయకురాలు మాటూరి సుగుణ సేవలు మరవలేనివి అని డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు పేర్కొన్నారు.మండల కేంద్రంలో సుగుణ దశ,దిన కార్యక్రమం వాసవి భవన్ లో నిర్వహించారు.ఆమె చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వాసవి క్లబ్ తో పాటు అనేక సేవా కార్యక్ర మాలు చేపట్టారని అన్నారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, మరికంటి రేణుబాబు.తెల్లగొర్ల లింగస్వామి,మాదాసు ఆదాం,డీలర్ల అసోసియేషన్ ప్రతినిధులు పేరాల గాంధీ, తాళ్లూరి సత్యనారాయణ, సీపీఎం నాయుకులు ఏటుకూరి రామారావు,మందడపు మురళీ, కాంగ్రెస్ నాయకులు మేకల వెంకటేశ్వర్లు,కడియాల నరేష్,జర్నలిస్ట్ సంఘం నాయకులు పోలంపల్లి నాగేశ్వరరావు,ఎస్ నరసింహారావు, మల్లెల ఉపేందర్,అచ్యుతారావు,తుమ్మ ఉపేందర్,ఆర్యవైశ్య సంఘం నాయకులు కొత్త రమేష్,హనుమంతరావు, దోసపాటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కొక్కిరేణి గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ ఏర్పాటు



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

కొక్కిరేణి గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోలే పొంగు రాంగోపాల్, మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు చింతిరాల నాగభూషణం మాదిగ , పగిడపల్లి బాబు మాదిగ, గోవింద సురేష్ .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులుగా ఆరెంపల రామకృష్ణ , ఉపాధ్యక్షులు, బలుసు పాటి నాగరాజు. ప్రధాన కార్యదర్శిగా గుగ్గిళ్ళ చక్రధర్. చిర్ర హరీష్. సహాయ కార్యదర్శిగా చిర్ర రంజిత్. కోశాధికారిగా గంట రవి. సహాయ కోశాధికారిగా గుగ్గిళ్ళ ఓంకార్, సబ్బు వీరబాబు , లను ఏకగ్రీవంగా నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి గ్రామ అధ్యక్షుడిగా గుగ్గిళ్ళ ఉపేందర్. ఉపాధ్యక్షుడిగా గుగ్గిళ్ళ సందీప్ కుమార్. కార్యదర్శి శ్రీను . ప్రధాన కార్యదర్శి ఆరెంపుల వీరేందర్. కోశాధికారిగా గోవింద కొండయ్య. సహాయ కోశాధికారిగా సబ్బు రామారావు. లను నియమిస్తూ నియామక పత్రాలను అందించారు ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులుగా సీనియర్ నాయకులు గంట కృష్ణ గుగ్గిళ్ళ అశోక్ లను నియమించడం జరిగింది.



## ఇల్లందు ఏరియాలో ఘనంగా సింగరేణి దినోత్సవ వేడుకలు





విలియం కింగ్ విగ్రహానికి పూలమాల వేసిన జీఎం కృష్ణయ్య

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఇల్లందు ఏరియా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ గనుల, విభాగాలలో ఆయా అధికారులు పతాక ఆవిస్కరణ చేసారు. అనంతరం జియం కార్యాలయంలో సింగరేణి వ్యవస్థాపకుడు డా.విలియం కింగ్ విగ్రహానికి జియం వి. కృష్ణయ్య పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సింగరేణి జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా ఇల్లందులోని మొట్టమొదటి గని కొత్తపూసపల్లి గ్రామంలో సింగరేణి పతాక ఆవిస్కరణ చేసి గ్రామా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సాయంత్రం సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ జేకె ఏరియా ఇల్లందులో ఏర్పాటుచేసిన వివిధ రకాల స్టాల్స్ లను జియం వి. కృష్ణయ్య , ఇల్లందు పట్టణ ఎం.ఎల్.ఎ. కోరం కనకయ్య, సేవ అద్యక్షురాలు వి. రమ తదితరులు ప్రారంబించారు. సింగరేణి ఇల్లందు ఏరియా జియం అధికారుల సంఘం అధ్యక్షుడు శివ ప్రసాద్, సేవ అద్యక్షురాలు రామ మరియు గుర్తింపు సంఘం నాయకుల సారయ్య, ప్రాతినిధ్య సంఘం నాయకులు వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి, సింగరేణి దినోత్సవం కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చారు. ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ సింగరేణికి పుట్టినిల్లు అయిన ఇల్లందులో ప్రతి సంవత్సరము సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుతోందని, అదేవిధంగా ఏరియా కు నిర్దేసించిన ఉత్పత్తిని సాధించాలని అన్నారు. హాజరైన కార్మికులకు వారి కుటుంబ సబ్యులకు సింగరేణి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఇల్లందు ఏరియా అభివృద్ధికి సింగరేణి చేయుతనిస్తుందని పూర్వవైభవం కొరకు కృషి చేస్తానని అలాగే నూతన బొగ్గు బావులను తీయాలని యాజమాన్యానికి సూచించారు. ఈ సందర్భముగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మీనా నూత్ర్యాలయ బృందం చే వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించారు, ఉత్తమ కార్మికులకు, అధికారులకు సన్మానం, ఉత్తమ గృహాలంకరణ గృహాలకు, వెల్బేబీ షో, మహిళలకు వివిధరకాల ఆటల పోటీలు, దీపాలంకరణ మరియు ఇతర పోటిలలో గెలుపొందిన వారికీ బహుమతి ప్రదానం చేసారు. ఈ సందర్భముగా ఏర్పాటుచేసిన వివిధ రకాల స్టాల్స్ లను కార్మికులు, పట్టణ ప్రజలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో యస్వోటు జియం.బొల్లం వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం అధ్యక్షుడు శివ ప్రసాద్, ప్రాజెక్ట్ అధికారులు కృష్ణమోహన్ రావు, గోవింద రావు, డిజియం (పర్సనల్) జీవి.మోహనరావు, గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె సారయ్య, ప్రాతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ జె వెంకటేశ్వర్లు, ఇతర విభాగ అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిజెఎంసి నాయకుల సమావేశం

### భారీ సంఖ్యలో హాజరైన ప్రజలు





**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** – మండల కేంద్రంలోని యల్లంకి గార్డెన్ లో భారతీయ జనతా పార్టీ అనుబంధ సంఘం భారతీయ జనతా మజ్దూర్ సేల్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం బిజెఎంసి రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామెల్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ బీజేఎంసీ చైర్మన్ బిశ్వప్రియ రాయ్ చౌదరి, జాతీయ ప్రెసిడెంట్ అర్నాబ్ చటర్జీ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో పేదరికాన్ని రూపుమాపేందుకు ప్రధానమంత్రి అనేక కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రధానమంత్రి గరీబ్ గృహ ఆవాస్ యోజన పథకం కింద ఇల్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజల అభ్యున్నతికి బిజెపి అహర్నిశలు కృషి చేస్తుందని, రైతు కూలీల హక్కులను రక్షించేందుకు అనేక చట్టాలు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేఎంసీ ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర అధ్యక్షులుగా మద్దిశెట్టి సమేల్ ను నియమించడం జరిగిందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామెల్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఇళ్ళను నిర్మించుకోవడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం గృహ ఆవాస్ యోజన పథకం ద్వారా ఇల్లును మంజూరు చేస్తుందన్నారు. వివిధ గిరిజన దేవాలయాల్లో పూజలు చేస్తున్న మత పెద్దలకు గౌరవ వేతనం అందించే బాధ్యత బిజెపి చేపడుతుందని సామెల్ తెలిపారు. ఈ సమావేశానికి ఐదు మండలాలకు చెందిన గిరిజన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కొడెం సీతాకుమారి, జిల్లా సభ్యులు నిర్మల, రవి, వివిధ రాష్ట్రా, జిల్లా లకు చెందిన బిజెఎంసి సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

## దరిపల్లి(డేర్) కళాశాలలో ఘనంగా నేషనల్ మ్యాథమెటిక్స్ డే



**ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్)–** శ్రీనివాస రామానుజన్ జన్మదినం, నేషనల్ మ్యాథమెటిక్స్ డే సందర్భంగా సోమవారం దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, డేర్ పాలిటెక్నిక్ కళాశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు సైన్ తీటా, కాస్ తీటా, టాన్ తీటా, కాట్ తీటా, సెక్ తీటా, కోసెక్ తీటా బృందాలుగా ఏర్పడి క్విజ్‌లో పాల్గొన్నారు. దరిపల్లి విద్యాసంస్థల అధినేత, ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి శ్రీనివాస రామానుజన్ అంతటి వారు కావాలని ఆకాంక్షించారు. ఈ క్విజ్ పోటీలో విన్నర్ గా ఎంపికైన కోసెక్ తీటా టీం జోష్ణ, ప్రదీప్, నవదీప్ సభ్యులను, రన్నర్‌గా ఎంపికైన కాస్ తీటా టీం సౌమ్య, కిషోర్, సుమంత్ సభ్యులను దరిపల్లి విద్యాసంస్థల అధినేత,ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ డాక్టర్ శిరీష, కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, మ్యాథమెటిక్స్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నవీన్, ఎన్సిసి కోఆర్డినేటర్ రవి, బీటెక్ అకడమిక్ ఇంచార్జ్ ప్రియాంక, ప్లేస్మెంట్ ఆఫీసర్ సతీష్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్.కె హమీదుల్ల, ఎన్ఎస్ఎస్, యుబిఏ కోఆర్డినేటర్ ప్రవీణ్, వివిధ విభాగాల అధిపతులు రవికుమార్, రమేష్, పుల్లయ్య, కళ్యాణ్, కళాశాల టెక్నికల్ స్టాఫ్ విద్యాసాగర్, సోమశేఖర్, మౌనిష, లక్ష్మణ్, త్రివేణి, లక్ష్మీ ప్రసన్న, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపిన వేముల కార్తీక్



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా ఉద్యోగ ఉపాధ్యాయులందరూ కలిసి నవభారత్ వద్ద వేంచేసి ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి స్వామివారికి వినతిపత్రం అందించి తమకు రెగ్యులర్ కావాలని, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించేలాగా కరుణించాలని వేడుకోవడం జరిగింది. అక్కడ నుంచి ర్యాలీగా దీక్షా శిబిరం వద్దకు చేసిన ఉద్యోగులు కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించారు. జనసేన జిల్లా నాయకులు వేముల కార్తీక్ సంఘీభావం తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి ఉపాధ్యాయులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని లేనిపక్షంలో ఈ ప్రాంత విద్యార్థినులు నష్టపోయే ప్రమాదం ఉన్నదని అది విద్యారంగానికి చెడ్డపేరు వచ్చే ప్రమాదం ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోహన్, చందు, మహిళా అధ్యక్షురాలు ఎం తులసి, వనమా సురేష్, సిద్దయ్య, కవిత, పార్వతి, పాల్గొన్నారు.

## నేడే చలో కొత్తగూడెం బీసీ బిడ్డలు - ఎలిమిశెట్టి వీరన్న

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)** –బిసి బిడ్డలు సోదరులు మంగళవారము చలో కొత్తగూడెం కార్యక్రమానికి తరలిరావాలని జై భారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమి శెట్టి వీరన్న బిజీ బిడ్డలకు పిలుపునిచ్చారు. బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా కార్యాలయాన్ని కొత్తగూడెంలో పోస్ట్ ఆఫీస్ వెళ్లే మెయిన్ రోడ్డు దారిలో పెట్రోల్ బంకు పక్కన మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభించు చున్నారని వీరన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో కీన్ టైలర్ నాగేశ్వరరావు తోపాటు వాడపల్లి భాస్కర్, నాగ, మీ ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న యం ఎల్ ఏ జారె ఆదినారాయణ



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని సేంట్ మెరిస్ స్కూల్ లో మండల పాస్టర్స్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సెమిక్రిస్మస్ వేడుకలలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారె ఆదినారాయణ పాల్గొని ప్రశాంగించారు. ఈ సందర్భంగా భారీ కేకు ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 25 వ తేదిన క్రైస్తవ సోదర, సోదరీమణులు జరుపుకునే క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ఏసు ప్రభువు కరుణ కాటక్షలు అందరిపై ఉండాలని ఆయన అన్నారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి సహాయానిది నుండి మంజూరు అయినా చెక్ ను లబ్ధిదారుడు జక్కం వెంకటేశ్వరరావు కు అందచేశారు. ఈ కార్యక్రమం లో దిశ కమిటీ జిల్లా సభ్యురాలు సొంగా ఏసుమణి, మండల కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, ఏ యం సీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, వాసం శ్రీనివాసరావు, అత్తులూరి వెంకటరామారావు, రావు గంగాధరరావు, చిన్నశెట్టి చిట్టిబాబు, తిరువిధులు జేమ్స్, మండల పాస్టర్ లు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ రైతు దినోత్సవం

### చైతన్య పాఠశాలలో రైతులకు సన్మానం



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** పట్టణంలోని ఒడ్డుగూడెం శ్రీ చైతన్య పాఠశాలలో అంతర్జాతీయ రైతు దినోత్సవాన్ని" పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయురాలు మిర్యాల రాణి, రైతులను సన్మానించి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య సంస్థల (కొత్తగూడెం జోన్) డి.జి.యం ) జయప్రకాష్ మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నుముక లాంటివారు. దేశానికి అన్నం పెట్టే వ్యక్తి రైతు అని భారతదేశం రైతుకు ప్రపంచంలోనే ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. అనంతరం మిర్యాల రాణి మాట్లాడుతూ ప్రపంచానికి ఆహారాన్ని అందిస్తున్న రైతులు సమాజానికి వెన్నుముక తమ పొలాల్లో అవిశ్రాంతిగా శ్రమిస్తూ పంటలు పండిస్తూ పశు వులు పెంపకంలో ముందున్నారన్నారు. వారి కృషి అంకితభావం కమ్యూనిటీలకు స్థిరమైన ఆహార సరఫరాను నిర్ధారిస్తుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు, జీవనోపాధిని నిలబెట్టడులో రైతులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. వారి సామర్థ్యం, ఉత్పాదకతను పెంచడానికి ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంభిస్తున్నారన్నారు. వ్యవసాయం వృత్తి మాత్రమే కాదు. తరతరాలుగా వస్తున్న జీవన విధానం. రైతులు భూమి కోసం శ్రద్ద వహిస్తారని, భవిష్యత్తు కోసం వనరులను సంరక్షించడానికి స్థిరమైన వ్యవసాయాన్ని అభ్యసిస్తారని తెలిపారు. ప్రపంచానికి ఆహారం అందించటంలో రైతు ముఖ్యమైన పాత్ర పోషిస్తారని సమాజం వారికి కృతజ్ఞతతో రుణపడి ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పిపిటి ఇన్ చార్జ్ నదియా, ఉపాధ్యాయునిలు పాల్గున్నారు.

# తెదేపా నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే

### రాందాస్ నాయక్ కు మండల సమస్యలపై వినతి



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండల కేంద్రంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశమయ్యారు .వైరా పట్టణంలో ఓ కార్యక్రమానికి వెళుతున్నా ఎమ్మెల్యే మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులను చూసి తన వాహనాన్ని నిలిపి తెలుగుదేశం పార్టీ నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు నివాసం వద్దకు వచ్చారు.ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌కు మండలంలో నెలకొన్న పలు సమస్యలను తెలుగుదేశం పార్టీ నాయకులు వివరించారు.మండల ప్రజల సౌకర్యార్థం గ్రామాలకు రహదారులను నిర్మించాలని, నూతనంగా వృద్ధాప్య వితంతు పింఛలను మంజూరు చేయాలని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ రహదారుల అభివృద్ధికి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ 25 కోట్లు మంజూరయ్యాయని వాటి ద్వారా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.అతి త్వరలోనే నూతన పింఛన్ల దరఖాస్తులను ప్రభుత్వం స్వీకరిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఆరెం రామయ్య,రోకటి రంగారావు, తిరుపతిరావు, కోటం రాజు, కళ్యాణపు రమేష్, రోకటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల్లో కరెంట్ కనెక్షన్లు మంజూరు చేయాలి

### ఇల్లందు మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– పోడు భూముల్లో కరెంట్ కనెక్షన్లు మంజూరు చేయాలని, బోర్లు వేసుకోనేందుకు అనుమతులు ఇవ్వాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ, బేతంపూడి పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు ఐటిడిఏ అధికారులను కోరారు. సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయానికి మండలంలోని తుమ్మలచెలక రైతులతో కలిసి వెళ్లి వారు అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. కరెంట్ సరఫరా లేక వ్యవసాయ పనులకు ఇబ్బందులు జరుగుతున్నాయని ,పలుమార్లు వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మెర వరప్రసాద్ , మండల నాయకులు భుక్యా రాజా నాయక్, పూల్ సింగ్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

### సాయనపల్లి మాజీ ఎంపిటిసి కల్తీ కృష్ణారావు



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సాయనపల్లి మాజీ ఎంపీటీసీ కల్తీ కృష్ణారావు సూచించారు. సోమవారం సాయనపల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి ప్రభుత్వం అన్నివిధాలా కొనుగోలు కేంద్రాలని ఏర్పాట్లు చేసిందని, వరి పంటకు( సన్నాలు) బోనస్ రూ 500 లు కూడా కల్పిస్తుంధి కాబట్టి వరి పంట పండించిన రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రాథమిక పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

### వేషధారణలతో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండల కేంద్రంలోని పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాల లో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాఠశాలలోని విద్యార్థులు క్రిస్మస్ పండుగకు సంబంధించిన వివిధ వేషధారణలతో అలరించారు. బాలయేసు జననం,వివిధ సందర్భాలలో ఆయన ప్రసంగించిన మాటలకు చిన్నారులు నటనతో ఆకట్టుకున్నారు. దేవదూత,శాంతా క్లాజ్ వేషధారణ అలంకరణ చూపరులను ఆకట్టుకున్నాయి.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ కేక్ ను కత్తిరించి పిల్లలకు పంచారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి నేతాజీ, ఉపాధ్యాయులు సీతారాములు, మహేష్, ఉపేందర్, విజయలక్ష్మి, పద్మావతి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కళ తప్పుతున్న సింగరేణి వేడుకలు

### పర్మినెంట్ ఉద్యోగులు లేకపోవడమే కారణమా?

### యాజమాన్యం హడావుడి తప్ప కార్మిక కుటుంబాలు హాజరుకానివేల

### సెంట్రల్ ఫంక్షన్ గా చెప్పినప్పటి కి వెలాతెలా పోయిన గ్రౌండ్.




కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్)– సింగరేణి యాజమాన్యం ఎంతో హడావుడిగా నిర్వహించిన 136వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన లేకపోవడంతో సింగరేణి వేడుకలు కళ తప్పుతున్నాయా అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో సింగరేణి ఆవిర్భావ వేడుకలు అనగానే కార్మిక వర్గం వారి కుటుంబ సభ్యులతో కలిసి అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా వేడుకలు నిర్వహించుకునేవారు. తెలంగాణకే తలమానికంగా ఉన్న సింగరేణి సంస్థలో పర్మినెంట్ ఉద్యోగుల నియామకం తగ్గిపోవడంతో ఇలాంటి వేడుకలు కళతప్పుతున్నాయి. పర్మినెంట్ కార్మికుల స్థానంలో కాంట్రాక్ట్ కార్మిక వ్యవస్థను ప్రవేశపెట్టడం వల్లనే ఈ పరిస్థితి నెలకొంటుందని కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు అభిప్రాయపడుతున్నారు. సింగరేణిలో ఉన్న 11 ఏరియాల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆయా ఏరియాలో కూడా నిర్వహిస్తుంటారు. సింగరేణి ఆవిర్భావ వేడుకలు సందర్భంగా ఈ ఏడాది యాజమాన్యం రూ 43.78 లక్షలు వ్యయం చేస్తోంది. సంస్థ కార్పొరేట్ కార్యాలయం కొత్తగూడెంలో ఉండటం వల్ల సెంట్రల్ ఫంక్షన్ కొత్తగూడెంలోని ప్రకాశం చేయడంలో అధికారులు ఘనంగా ఏర్పాటు చేశారు. సంబంధించిన కార్మిక వర్గానికి, సామాన్య ప్రజలకు సైతం అన్ని విషయాలు తెలిసే విధంగా స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ సంస్థలకు సంబంధించినవి కూడా ఏర్పాటు చేశారు. సదరు స్టాల్స్ ను చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం తో పాటు కంపెనీ డైరెక్టర్లు, ఉన్నతాధికారులు, జీఎంలు పాల్గొని ప్రారంభించినప్పటికీ కార్మికులు కార్మిక కుటుంబాలు ప్రకాశం స్టేడియంలో ఎక్కడా కనిపించలేదు. అయితే సింగరేణి సంస్థ కళాశాల, పాఠశాలకు సంబంధించి విద్యార్థులు, ఎస్ అండ్ పి సి, స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్ సి సి విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. సింగరేణి సంస్థ లో ఉద్యోగ నియామకాలు లేకపోవడం ఒక కారణం కాగా, సంస్థలో కాంట్రాక్టీ కరణ పెరిగిపోవడం ఈ పరిస్థితికి కారణమని చెప్పవచ్చు. పర్మినెంట్ కార్మికుల స్థానంలో సుమారు 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను నియమించడం జరిగింది. సదర్ కాంట్రాక్ట్ కార్మికులు విధులను మానుకొని యాజమాన్యం నిర్వహిస్తున్న వేడుకల్లో పాల్గొనే అవకాశాలు కనిపించవు. విధులకు దుమ్మా కొట్టి యాజమాన్యం చెప్పింది కదా అని కాంట్రాక్ట్ కార్మికులు సదరు ఉత్సవాల్లో పాల్గొన్నట్లయితే వారికి ఇచ్చే రోజువారి వేతనం కాంట్రాక్టర్లు చెల్లించరనే భయంతోనే పాల్గొనలేక పోతున్నారు. ఇదిలా ఉండగా సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని పక్కనే ఉన్న కొత్తగూడెం ఏరియాలో కూడా సదరు ఉత్సవాలు జరుగుతున్నందున ఆ ప్రాంతంలోని కార్మిక వాడల నుంచి కార్మికులు కానీ కార్మికుల కుటుంబాలు కానీ వేడుకల్లో పాల్గొనే పరిస్థితి కనిపించలేదు. యావత్ సింగరేణిలో జరుగుతున్న ఉత్సవాల పరిస్థితి ఇలానే కొనసాగుతుందా లేదా అన్నది అనుమానమే అన్న అభిప్రాయాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనా ఎంతో ఆర్భాటంగా నిర్వహిస్తున్న సింగరేణి 136వ జయంతి వేడుకల్లో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు కనిపించకపోవడం సింగరేణి వేడుకలు కల తప్పుతున్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్న రైతులపై అణచివేతను ఆపాలి



### జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి

### నోయిడా - గ్రేటర్ నోయిడా రైతులందరినీ లక్సర్ జైలు నుండి విడుదల చేయాలి

### రైతు సంఘం(ఏఐకేఎస్) జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం

### రైతు సంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

### ఎమ్మార్వో కు వినతి

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతాంగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశ రాజధానికి పాదయాత్ర మొదలుపెట్టిన రైతుల పై కేంద్ర ప్రభుత్వ అణచివేత ధోరణి ఆపాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘాల పిలుపులో భాగంగా సోమవారం పాల్వంచ తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో వివేక్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం(ఏఐకేఎస్) జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ 2019 డిసెంబర్లో రైతులతో చర్చలు చేసిన కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుంటున్నామని వాటితో పాటు రైతాంగ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడంతో నిరసనగా ఢిల్లీకి పాదయాత్ర మొదలుపెట్టిన రైతులను సరిహద్దుల్లోనే అడ్డుకొని వారిపై భాషా వాయు తో దాడులు చేయటం, ముళ్లకంచెలతో వారిని అడ్డుకోవడం రైతు ఉద్యమాన్ని అణిచివేయాలని ప్రభుత్వ ప్రయత్నాలు హేయమైన చర్యని అన్నారు. తక్షణమే జాతీయ వ్యవసాయ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలతో చర్చలు చేపట్టి రైతాంగ సమస్యలను పరిష్కరించాలని రైతులకు ఇచ్చిన హామీలను, అమలు చెయ్యాలని దీక్ష చేపట్టిన రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. నోయిడా – గ్రేటర్ నోయిడా రైతులందరినీ లక్సర్ జైలు నుండి విడుదల చేయాలిని కోరారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి రైతు సంఘాల్లో చర్చలకు పిలవకుంటే రైతుల ఆగ్రహానికి కేంద్ర ప్రభుత్వం గురుగాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం తులసిరామ్, ఎస్ కే నిరంజన్, రైతు సంఘం(ఏఐకేఎస్) జిల్లా నాయకులు పట్టణ అడుసుమిల్లి సాయిబాబా, బికేఎంయూ జిల్లా అధ్యక్షుడు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, రైతు, కార్మిక సంఘాల జిల్లా నాయకులు బండి నాగేశ్వరరావు, వీ పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, నిమ్మల రాంబాబు, మన్నెం వెంకన్న, ఎస్ఏ రెహమాన్, పెద్ద వెంకటరామయ్య బివి సత్యనారాయణ, నరేందర్, రామకృష్ణ ఆదినారాయణ, వాడే లక్ష్మి, వగెల పద్మ, రమ, ఎలక్ట్రిషన్ శీను, కరీం, ఎస్ కే లాల్ పాషా, రహీం, అల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో ఘనంగా 136వ సింగరేణి దినోత్సవ వేడుకలు





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)-** కొత్తగూడెం ఏరియాలో ఘనంగా 136వ సింగరేణి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిఎం కార్యాలయ ఆవరణలో సింగరేణి జెండా ఎగరవేసారు. తదుపరి రుద్రంపూర్ మార్కెట్ ఏరియాలోని అమరవీరుల స్థూపం నుండి ప్రగతి వనం వరకు సింగరేణి రన్ నిర్వహించి, ప్రగతి వనంలో సింగరేణి జెండా ఎగరవేసి, ప్రగతి వనంలో ఏర్పాటు చేయబడిన వివిధ రకములైన 8 స్టాల్స్ ను ప్రారంభించారు.సాయంత్రం రుద్రంపూర్ ప్రగతివనం లో నిర్వహించిన సింగరేణి దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు హాజరైయ్యారు. వీరితో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జె. గట్టయ్య, ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ , అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహ రావు హాజరైయ్యారు. ముందుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, కొత్తగూడెం సేవ అధ్యక్షురాలు ఇతర అధికారులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి సింగరేణి దినోత్సవ వేడుకలకను ప్రారంభించారు.ఈ సందర్భంగా తమ విధులలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఉత్తమ అధికారి కాటగిరిలో అలుగొలు ప్రదీప్ కుమార్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సి.హెచ్. దుర్గా ప్రసాద రెడ్డి, డి.వై. ఎస్.ఈ. (ఎస్.ఎం.ఎం.సి), జె.వి.ఆర్.ఓ.సి.2 ఉత్తమ ఎన్.సి.డబల్యు కాటగిరిలో ఆశిలేటి చెన్నకేశ్వరరావు, ఫోరే మెన్, జె.వి.ఆర్.ఓ.సి.2, దొడ్డిపల్లి రమేష్, శాంప్లింగ్ మజ్దూర్, జె.వి.ఆర్. సి.హెచ్.పి లను ఎం. షాలేం రాజు శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. అనంతరం జిఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ సింగరేణి దినోత్సవ వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉన్నదని, సింగరేణి సంస్థ నూతన టెక్నాలజీ తో ముందుకు కొనసాగుతూ, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరుగుతుందన్నారు. ఇందుకు సహకరిస్తున్న అధికారులను, కార్మికులను, యూనియన్ నాయకులను, కాంట్రాక్ట్ కార్మికులను వారు అభినందించారు. 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో ఎన్నో మైలురాళ్ళు సాధించడం జరిగింది. అదే విధంగా ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని మన రాష్ట్రములో అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థగా, అంతే కాకుండా ఇతర ప్రభుత్వరంగ సంస్థలకు మార్గదర్శకంగా ఉండడం చాలా సంతోషకరం అని అన్నారు. ఈ సంస్థలో పని చేస్తున్న మనమందరము ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. రక్షణతో ఈ ఆర్థిక సంవత్సరంనకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన 149.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాలని ఉద్బోధించినారు. ఈ ఆర్దిక సంవత్సరములో నేటి వరకు 95.40 (98% శాతం) లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించామని తెలియజేసారు. అలాగే తదుపరి లక్షమైనటువంటి 54.1 లక్షల టన్నుల ఉత్పత్తిని మార్చి 31తేదీ నాటికి సాధించే దిశగా అందరూ కృషి చేయాలని తెలియచేసారు.ఈ కార్యక్రమములో సేవా అధ్యక్షురాలు జి. మధుర వాణి షాలేం రాజు, ఎస్ఓటు జిఎం. జివి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనేర్ కే. సూర్యనారాయణ రాజు, ఎ.జి.ఎం (సివిల్) సి. హెచ్. రామకృష్ణ, డి.జి.ఎం (పర్సనల్) బి.శివ కేశవ రావు,జి.కె. ఒసి పిఓ. రమేశ్, ఏజెంట్ రవీందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.వేంకటేశ్వర రావు, డి.జి.ఎం. (పర్సనల్) బి. శివ కేశవ రావు, ఎన్. యోహన్, బి.మాధవ్, మదన్మోహన్, తోట సత్యనారాయణ, సీనియర్ పి.ఓ.లు ఏరియా సెక్యూరిటి ఆఫీసర్, రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్,సేవ కొ-ఆర్డినేటర్ మైన్స్, డెపార్ట్మెంట్స్ హెడ్స్, అధికారులు, సుపెర్వైసర్స్, యూనియన్ నాయకులు, పిట్ సెక్రెటరీలు, అధిక సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు,మహిళలు పాల్గొన్నారు.

# పదవీ విరమణ ఉద్యోగి అఫ్జల్‌కు ఘన సన్మానం

## ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ రజాక్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి లో విధులు నిర్వహిస్తున్న అఫ్జల్ పదవీ విరమణ మహొత్సవం కార్యక్రమంలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ ముఖ్యఅతిథిగా పాల్గొని అఫ్జల్ ను ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో సుమారు 34 సం.లుగా విధులు నిర్వహించి పదవి విరమణ చేయుచున్న మహమ్మద్ అఫ్జల్ ( ఈ పి ఆపరేటర్ ) 34 ఏళ్ల క్రితం సింగరేణి సంస్థలో నియామకమై రక్షణ, క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని వారిని అభినందించారు.సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్దతతో వారికి అప్పగించిన పనిని రక్షణ , క్రమశిక్షణ పూర్తిచేసే వారిని అభినందించారు.పదవి విరమణ పొందిన ఉద్యోగి అఫ్జల్ అధికారుల , సూపర్వైజర్ల , తోటి ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు. వారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారి రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కమిటీ నాయకులు జె.రాజేశ్వరరావు, బ్రాంచ్ నాయకులు గౌస్, తీగల క్రాంతి కుమార్, అశోక్ కుమార్, రామస్వామి, నరేందర్, రషీద్, సీతారామరాజు, రఫీ, వి శ్రీనివాస్, డానియల్, రాజేశ్వరరావు , కుమార్, రాజశేఖర్, సంపత్, అనిల్, సక్రు, మల్లారపు కొమురయ్య, శ్రీనివాస్, పవన్, ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణి సెంట్రల్ వర్క్ షాప్ సొసైటీ ఎన్నికల్లో టిబిజికేఎస్ అభ్యర్థి విజయకేతనం

## వేముల శైలేష్ కిరణ్ డైరెక్టర్ గా ఎన్నిక

## అభినందించిన ఎంపీ వద్దిరాజు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణికి చెందిన కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలోని సెంట్రల్ వర్క్ షాప్ ఉద్యోగుల సహకార పొదుపు సంఘం ఎన్నికలు సోమవారం జరిగాయి. హోరాహోరీగా జరిగిన ఈ ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికేఎస్ ) అభ్యర్థిగా వేముల శైలేష్ కిరణ్ పోటీలో గెలుపొందారు. అందరి అంచనాలకు మించి ఎన్నికల్లో టిబిజికేఎస్ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో సొసైటీ డైరెక్టర్ గా ఎన్నికయ్యారు. వర్క్ షాప్ క్రెడిట్ సొసైటీ డ్కెరెక్టర్ గా ఎన్నిక్కె గులాబీ జెండాను రెపరెపలాడించిన శైలేష్ కిరణ్ ను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభినందించారు. ఉద్యోగుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా వారికి సొసైటీ ద్వారా మెరుగైన సేవలు అందించాలని ఎంపీ రవిచంద్ర కోరారు.



# ఇందిరమ్మ మోడల్ ఇంటికి భూమి పూజ



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఇందిరమ్మ మోడల్ ఇంటికి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగ భవాని, ఎంపీడీవో రవీంద్రరావు, ఎంపీ ఓ గణేష్ గాంధీ, సర్కిల్ ఇన్స్పెక్టర్ తా టిపాముల సురేష్, ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు భూక్యా దేవనాయక్,యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ వెంకటేష్, విద్యుత్ శాఖ ఏఈ లు దేవా,భుజ్జి కన్నయ, నాయకులు శివాజీ,బానోత్ హరి, బోసు, హరీశ్,భూక్యా తులసీ రాం, పుణ్యా, వెంకటేష్, ఐ వై సి మండల ప్రెసిడెంట్ మూడు పవన్,మండల నాయకులు ఈది గణేష్, పొశాలు,రెడ్యా నాయక్, బండ్ల రజినీ, ఇస్లావత్ గణేష్, సంజయ్, బండ్ల శ్రీను,శంకర్,రవి,సర్దార్, సుదీప్, గణేష్, వెంకట్, రమేష్, హనుమంతు, భాస్కర్, రాందాస్, కాలే ప్రసాద్, సుధాకర్, బొడ్డు అశోక్, ఉదయ్, బద్రు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఎన్నిక ఏకగ్రీవం




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్ టియు) ఎన్నిక ఏకగ్రీవంగా మండల అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నట్లు ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ తెలిపారు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా మూడు బిచ్చు, ఈసం మహేష్ లను ఎన్నుకున్నారని, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నూతనంగా ఏర్పడిన కమిటీ కృషి చేయాలని కనీస వేతనాలు అమలుకై మల్టీపర్పస్ విధానం రద్దుకై కార్మికుల ను పర్మినెంట్ పై చిత్తశుద్ధితో ఉద్యమించాలని, మండలంలో బలమైన గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కోసం కృషి చేయాలని కోరారు. అధ్యక్ష కార్యదర్శులతో పాటు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ కార్మిక పక్షాన ఉద్యమించి సంఘం అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) ఆధ్వర్యంలో టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. అమెరికాలో స్థిరపడిన కొత్తగూడానికి చెందిన తూనుగుంట్ల శిరీష తానా ఫౌండేషన్ ద్వారా అమెరికా నుంచి స్కూల్ బాగ్స్ సమకూర్చారు.ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ పొగాకు లక్ష్మి, హెచ్ ఎం ఎం.జ్యోతిరాణి, టీచర్ జర్పుల పద్మ,ఎన్నారై పేరెంట్స్ కమిటీమెంబర్ మిట్టపల్లి పాండురంగారావు, కొత్తగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడుకొదుమూరి శ్రీనివాసరావు,కొత్తగూడెం ఆర్య వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కంభంపాటి రమేష్, ఎన్నారై ఫౌండేషన్ ప్రోగ్రామ్స్ కమిటీ మెంబర్ లగడపాటి రమేష్,కొర్రా శ్రీను, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 24, డిసెంబర్ 2024

## ప్రభుత్వ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను సోమవారం నిర్వహించినట్లు తెలిపారు. క్రిస్మస్ ట్రీ వద్ద శాంతా క్లాస్ ను కొలువు తీర్చి విద్యార్థులకు స్కూల్ హెచ్ఎం ఎం.జ్యోతి రాణి యేసు క్రీస్తు జననం, చరిత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఎం.డి.ఎం వర్కర్స్ సరోజా, పార్వతి పాల్గొన్నారు.

# రైతే దేశానికి వెన్నెముక

### అన్నదాతను గౌరవించండి



**కొ త్త గూ డెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)-** మాజీ ప్రధాన మంత్రి, భారత రత్న చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా కొత్త గూడెం మున్సిపాలిటీ 12 వ వార్డు లోని సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముకని, రైతులు పంటలు పండించడం పోతే మనకు ఆహారం లభించదని,మానవ మనుగడే లేదని, అలాంటి రైతులను అందరూ గౌరవించాలని అన్నారు. చౌదరి చరణ్ సింగ్ ఒక రైతుగా ప్రధాన మంత్రిగా నిజాయితీగా దేశానికి సేవ చేసారని, ఈ సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యపకురాలు పర్వీన్ సుల్తానా, నీలా, శిరిషా, సరస్వతీ, సల్మా, స్వర్ణ, పాల్గొన్నారు.

## సింగరేణి దినోత్సవ వేడుకల్లో ఐఎన్ టియుసి నాయకులు





**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) -** సింగరేణి సంస్థ 136వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా భారీ ఎత్తున అన్ని ఏరియాలలో "సింగరేణి డే" జరుపుకోవడం జరిగింది. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు ఆధ్వర్యంలో సింగరేణి డే సందర్భంగా కొత్తగూడెం ఏరియాలో జి.ఎం ఆఫీస్, రుద్రంపూర్ ప్రగతి వనంలో స్టాల్స్, అలాగే రామవరం కమ్యూనిటీ హాల్ ను రూ 30 లక్షల తో రెన్యువేషన్ చేయడం జరిగింది. ఈ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిలుగా సింగరేణి సంస్థ సీ.ఎన్.ఎండి ఎన్ బలరాం, ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్, సింగరేణి సంస్థ డైరెక్టర్లు డి,సత్యనారాయణరావు,(ఈ,ఎం), జి.వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్(పా),(పి.పి) వీరితో పాటు సుభాని,జి.ఎం,(సిఎస్డి), మనోహర్,జి.ఎం,ప్రాజెక్టు ప్లానింగ్,సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు,కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, వికాస్ యాదవ్,ఆల్బర్ట్, కోటిరెడ్డి, ఎస్.ఓ.టు. జి.ఎం, సూర్యనారాయణ జి.ఎం,(సివిల్), నరసింహా రావు,పి.ఓ, శ్రీ రమేష్,పి.ఓ, రవీందర్ ఏజెంట్, సూర్యనారాయణ రాజు ఏజీఎం,(ఈ, ఎం), రామకృష్ణ, ఏ.జీ.ఎం,(సివిల్), శివ కేశవరావు డీజీఎం(పర్సనల్) యోహాన్ (ఐఈడి), ఏం వెంకటేశ్వరరావు (ఏ.ఎస్.ఓ) బి.శంకర్,(వర్క్ షాప్)టి.అనిల్, ఉపేందర్ బాబు, శ్రీనివాస్ రావు సెక్యూరిటీ ఆఫీసర్,ఉద్యోగులు, కార్మిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు. అతిథులు మాట్లాడుతూ మనమందరం కలిసి కష్టపడి పనిచేసి సింగరేణి సంస్థను ముందుకు తీసుకెళ్లే విధంగా అధిక లాభాలు సాధించే విధంగా కృషి చేయాలని సింగరేణి సంస్థను అభివృద్ధి పథంలో నడపాలని, రానున్న రోజులలో ఇంకా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టే విధంగా చూడాలని ప్రతి ఒక్కరికి పేరు పేరునా శుభాకాంక్షలు తెలియజేశారు. రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి నాయకులు, జి.ఎం, ఆఫీస్, వర్క్ షాపు, రుద్రంపూర్ ప్రగతి వనంలో స్టాల్స్‌లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ ఎస్కే గౌస్,ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, ఈ. మోహన్ రెడ్డి, ఎన్ రామారావు, శనిగరపు కుమార్, కే నట్రాజ్,గోపు కుమార్ స్వామి, సిహెచ్ సాగర్, జి బాలాజీ, నాగేశ్వరరావు,సెంట్రల్ మెంబర్ సకినాల సమ్మయ్య, బి.రాజేశ్వరరావు, బ్రాంచి కార్యదర్శులు సైమన్, తీగల క్రాంతి కుమార్, విప్లవ రెడ్డి, శంకర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ కోటేశ్వరరావు, నాయకులు పొట్టి కిరణ్, నరేందర్,షుకూర్,రషీద్, సురేష్, రహీం, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## రామవరంలో పాత ఇల్లులు రిపేర్ చేసుకునే అవకాశం కల్పించాలి

### సబ్ జైల్ స్థలంలో ప్రభుత్వ భవన నిర్మాణానికి అనుమతించాలి

### అంబేద్కర్ చమన్‌లో ఓపెన్ జిమ్ ,వాకింగ్ ట్రాక్ నిర్మాణాన్ని చేపట్టాలి

### సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కి వినతి పత్రం అందజేసిన వార్డ్ కౌన్సిలర్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్ )-** కొత్తగూడెం ఏరియాలోని రామవరం ప్రాంతంలోని పాత సూపర్ మార్కెట్ స్థలములో నూతన షాపింగ్ కాంప్లెక్స్, బ్యాంక్ నిర్మాణాన్ని చేపట్టి రామవరం అభివృద్ధికి సహకరించాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ కి 10 వ వార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ వినతి పత్రాన్ని అందించారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా రామవరం కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన బలరాం నాయక్ కి రామవరం లో నెలకొన్న అనేక సమస్యలను ఆయనకు వివరించారు. కార్మిక ప్రాంతాల్లో పాత ఇల్లుల నిర్మాణాన్ని ఎస్ ఎన్ పి సి వారు అడ్డుకుంటున్నారని నిర్మాణ రిపేరులకు అనుమతించాలని ఆమె కోరారు. అలాగే స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సహకారంతో కమ్యూనిటీ బిల్డింగ్ మంజూర అయిందని దానికి సబ్ జైల్ ప్రాంత స్థలాన్ని కేటాయించాలని ,అలాగే ప్రభుత్వ ఆధ్వర్యంలో వేసే చేతిపంపులకు అనుమతించాలని కోరారు. గత సంవత్సరం నుండి అంబేద్కర్ క్షేమం లో వాకింగ్ ట్రాక్ ,ఓపెన్ జిమ్ నిర్మాణానికి సన్నహం చేస్తున్నప్పటికీ నేటికీ వాటిని ఏర్పాటు చేయలేదని వాటిని తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు.

## కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన సింగరేణి సి అండ్ ఎండీ



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్)-** కొత్తగూడెం ఏరియాలోని రామవరంలో కమ్యూనిటీ హాల్‌ను ఉద్యోగుల వివాహ, ఇతర ఫంక్షన్ చేసుకొనుటకు వీలుగా దాదాపు రూ 30 లక్షల వ్యయంతో సివిల్ మరమ్మత్తులు చేసిన కమ్యూనిటీ హాల్ ను సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం సోమవారం ప్రారంభించారు. యూనియన్ ల, రామవరం లో నివాసం ఉంటున్న ఉద్యోగస్తుల అభ్యర్థనల మేరకు ఈ కమ్యూనిటీ హాల్ ను మరమ్మతు చేయించాల్సిందిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కి తెలియజేశారు అందుకు సానుకూలంగా స్పందించిన జిఎంసంబంధిత ఎజిఎం(సివిల్) ని సివిల్ మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్.బలరాం మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా జిఎం ఉద్యోగుల అభ్యర్థులను విని వెంటనే సానుకూలంగా స్పందించడంలో ముందు ఉంటారని అభినందించారు. ఉద్యోగుల సౌకర్యాలను అర్థం చేసుకొని యాజమాన్యం ఉద్యోగుల కొరకు ఎంతవరకైనా ఇవ్వడానికి వెనకాడదని దీని దృష్టిలో ఉంచుకుని ఉద్యోగులు కూడా తగు రక్షణతో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకొనుటకు సహకరించాలని తెలియజేశారు. జిఎం మాట్లాడుతూ ప్రస్తుతం ఈ కమిటీ హాల్ వేదిక , మెయిన్ హాల్, విండోస్, డోర్స్, టాయిలెట్స్ , ఫ్యాన్స్ ఇతర సివిల్ మరమ్మతులకు రూ 30 లక్షలు ఖర్చు చేసి ఈ కమిటీ హాల్ ను నూతనంగా తీర్చించడం జరిగిందని తెలియజేశారు.

## బీర్బల్‌కు నివాళులర్పించిన సిక్కులు



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)-** సిక్కు మత విశ్వాసకుడు బీర్బల్ హత్య గావించబడిన రోజు అయినందున సోమవారం వారిని స్మరించుకుంటూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. అదేవిధంగా భారతరత్న వాజ్ పేయి జన్మదినాన్ని పురస్కరించుకొని శతసహస్త్ర కార్యక్రమంలో భాగంగా నేడు కొత్తగూడెంలో నివసిస్తున్న సిక్కు మతస్తులకు పాలు, పండ్లు, స్వీట్లు ఇవ్వడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సిక్కుల మత గురువు అయినటువంటి గురు నానక్ దేవాలయం వద్ద మత గ్రంథం సాయిబాబా అను గ్రంథాన్ని సిక్కు మతస్తులు, స్త్రీలు, పెద్దలు, ప్రార్థనలు చేసారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పెద్దలు మాజీ జిల్లా అధ్యక్షుడు కొదమ సింహం పాండురంగాచార్యులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్, జిల్లా నాయకులు నోముల రమేష్, బైరి నిర్మలాదేవి, చుంచుపల్లి మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు, గుమలాపురం సత్యనారాయణ, ఎన్ సి హెచ్ లక్ష్మణ చారి,బడే రమేష్, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్ యాదవ్, పట్టణ నాయకులు లెనిన్, కిరణ్, సుక్కు మత పెద్దలు కళణి పున్నం సింగ్, సికిందర్ సింగ్, బహదూర్ సింగ్, సెన్సర్ సింగ్, లోహిన్ సింగ్, మతానికి సంబంధించిన మహిళలు యువకులు పిల్లలు పాల్గొన్నారు.

## నేడు కరకగూడెం మండలంలో ఎమ్మెల్యే పాయం పర్యటన



**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్)** మండల కేంద్రంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంక టేశ్వర్లు మంగళ వారం పర్యటించ నున్నారని మండల అధ్యక్షుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటనలో ఉదయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 102 అంబులెన్స్ వాహనం ప్రారంభోత్సవం జరగనుందని, తరువాత తాటి గూడెం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభించనున్నారు. అక్కడ సమీక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నారని దీని ద్వారా ప్రజల నుండి సమస్యలు తెలుసుకుని దరఖాస్తులు స్వీకరించనున్నారని తెలియజేశారు. ఈ సమావేశం కు మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులు మీడియా మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## సింగరేణి సిఎన్ఏం డీ బలరాంనీ మర్యాద పూర్వకంగా కలిసిన రుక్మాంగదర్



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఘనంగా జరుగుతున్న సింగరేణి 136 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో 35 వార్డ్ కౌన్సిలర్ వేడుకల్లో రుక్మాంగా ధర్ బండారి సింగరేణి సి అండ్ ఎండీ బలరాం నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో వివిధ స్టాల్స్ ను సీఎండీ తో కలిసి సందర్శించారు. అనంతరం బండారి మాట్లాడుతూ రానున్న రోజుల్లో కార్మికులకు భవిష్యత్తు ఉంటుందని, సింగరేణి కార్మికులకు అత్యధిక ఉత్పత్తి తీసుకురావాలని కోరారు. కార్మికులు సింగరేణి నీ గత కొన్ని సంవత్సరాలుగా లాభాల బాటలో తీసుక రావడంలో కార్మికులే ప్రధాన పాత్ర పోషిస్తున్నారన్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ నాయకుడు చెన్ను వెంకటరమణ జన్మదిన వేడుకలు

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు,యువజన కాంగ్రెస్ నాయకులు చెన్ను వెంకట రమణ యాదవ్ జన్మదిన వేడుకలు కూసుమంచి మండల కేంద్రంలోని ఆయన నివాసంలో సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటుగా,వివిధ పార్టీల నాయకులు,అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.ప్రతి ఒక్కరూ ఆయనను ఆలింగనం చేసుకుని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అనుచరులు,సన్నిహితుల సమక్షంలో కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా వెంకట రమణ మాట్లాడుతూ సన్నిహితుల సమక్షంలో పుట్టిన రోజు వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకి అండగా ఉంటానని తెలియజేశారు. తొలుత రైల్వే ఉద్యోగి,ప్రముఖ సామాజిక కార్యకర్త రవీంద్ర నాథ్ ఠాగూర్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ హఫీజుద్దీన్ చరవాణి ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చెన్ను రవి,బుర్ర ప్రవీణ్,యాదగిరి, వాసు,దిలీప్,వినోద్ కుమార్,గణేష్,సతీష్, మధు, రవి,శివ సాయి, బిఆర్ఎస్ గ్రామ శాఖ కార్యదర్శి అర్వపల్లి ఉపేందర్,నాయకులు బుర్ర శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు జననం లోకానికి శుభకరం:-లక్కినేని

**కల్లూరు(తల్లాడ)సూర్య మెజర్ న్యూస్:-**



క్రీస్తు జననం లోకానికి శుభకరమని,క్రీస్తు ప్రబోధాలు సర్వ మానవాళిని సన్మార్గంలో నడిపేందుకు దోహదపడతాయని కల్లూరు ప్రతిభ పాఠశాల డైరెక్టర్ లక్కినేని ప్రసాద్ అన్నారు. వివరాలలోకి వెళ్తే కల్లూరులోని ప్రతిభ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ లక్కినేని రఘు ఆధ్వర్యంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రైస్తవులు జరుపుకునే పండుగ క్రిస్మస్ అని,ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ క్రిస్మస్ మాత్రమే అని ఆయన తెలియజేశారు.హింసకు తావు లేకుండా శత్రువుల మనసులను సైతం ప్రేమ,దయ,కరుణతో జయించవచ్చునని తెలిపే పవిత్ర గ్రంథం బైబిల్ మాత్రమేనని అన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరు హింసకు తావు లేకుండా ప్రేమతో జీవనము కొనసాగించాలన్నారు.ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు.అనంతరం చిన్నారులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో వారి వెంట వెంట స్కూల్ ప్రిన్సిపల్ ఉస్మాన్,వైస్ ప్రిన్సిపల్ శ్రీను,ఉపాధ్యాయులు అప్పారావు,రామకృష్ణ,మధు,మెహరాజ్, నాగభూషణం, నాగరాజు,కృష్ణయ్య,కృష్ణకుమారి,శ్రీలక్ష్మి,స్నేహ,ప్రియాంక మరి కొంతమంది సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు జీవన భృతి కల్పించాలి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




వ్యవసాయ కార్మికులకు12 వేల జీవన భృతి తో పాటు మూడు ఎకరాలు ఉన్న రైతులను కూడా వ్యవసాయ కూలీలుగా గుర్తించి జీవన మృతి, రైతుబంధు ఇవ్వాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్ర మంలో ఖమ్మం అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి వస్తే నిరుపేదలకు నెలకు ?1000 చొప్పున సంవత్సరానికి 12 వేల రూపాయల జీవనభృతి ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ సంవత్సరం పైన కూడా వ్యవసాయ కార్మికులకు జీవనభృతి ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు అన్నారు. వ్యవసాయ కార్మికులకు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేసే ప్రయత్నం చేయాలని వారన్నారు. ఇస్తామని మాట ఇచ్చి ంద్రు కానీ ఇంతవరకు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని అమలు చేయకపోతే రాబోవు రోజుల్లో ప్రజా పోరా టాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరిం చారు ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రెంటాల యాదగిరి, సోమనపల్లి వెంకటేశ్వర్లు, చల్లా రాజు, ఈర్ల వెంకట అప్పారావు, శ్రీను, యాదగిరి, రమేష్ తదితరులు.

# సెమీక్రిస్మస్ వేడుకలోపాల్గొన్న ఏం ఎల్ ఏ రాందాస్ నాయక్

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సెమీక్రిస్మస్ వేడుకలను ప్రతి మండలం లో ఏర్పాటు చేయాలని ఆదేశాల మేరకు క్రిస్మస్ వేడుకలను మండల కేంద్రంలో గల చర్చిలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరై క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపిన ఏం ఎల్ ఏ మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల సందర్భంగా క్రైస్తవుల కొరకు ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రిస్మస్ కానుకగా క్రైస్తవుల ఆడబిడ్డలకు చీరల పంపండి చేసినారు. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందనీ ప్రభువు దీవెనలు ఎల్లప్పుడూ అందరిపై వుండాలని కోరుతున్నాన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో కొనిజర్ల మండలం హాస్టల్ ఫెలోషిప్ కమిటీ, మండల రెవెన్యూ అధికారి మరియు నాయకులు సూరంపల్లి రామరావు,మాజీ ఎంపీపీ గోసు మధు,రవి,బొర్రా రాజాశేఖర్, పమ్మి అశోకు,సురేష్, షేక్ జాన్ పాషా(గన్ను), దర్నా రాజశేఖర్,కోటేశ్ నాయక్,తేజవత్ స్వామి తదితరులు పాల్గొన్నారు..

# భూమి లేని పేదలకు ఒకే దఫా ఆర్థిక సాయం అందించాలి

**-వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి తాటి**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ :**



భూమిలేని, నిరుపేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ. 12వేల ఆర్థిక సాయాన్ని ఒకే దఫా అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రకృతి విపత్తులు జాతీయ ఉపాధి హామీ పథకం సరైన రీతిలో అమలు కాకపోవడం తదితర కారణాలతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశం సోమవారం జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో తాటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని -నిలబెట్టుకోవడంలో జాప్యం చేసిందని ఇప్పుడు కూడా మొదటి దఫా ఆరువేలను డిసెంబర్ 28న ఖాతాల్లో జమ చేస్తామని చెబుతున్నారని అలా కాకుండా ఒకే దఫా రూ. 12వేలు జమ చేయడం వల్ల పేదలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందన్నారు. ఈ పథకం లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి ఇంత వరకు విధి విధానాలను -రూపొందించలేదని వెంటనే విధి విధానాలను రూపొందించి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని -ఆయన డిమాండ్ చేశారు. వృద్ధాప్య పింఛన్లను నాలుగు వేల రూపాయలకు పెంచుతామని చెప్పినప్పటికీ ఏడాది గడిచిన దానిని ఇంత వరకు పెంచలేదని దానిని కూడా కనీసం జనవరి మాసం నుంచి పింఛన్లను పెంపుదల చేయాలన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో ఒకట్రెండు మినహా మిగిలిన వాటి విషయంలో తీవ్ర జాప్యం చేస్తుందని కొన్నింటి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని తాటి ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను -నెరవేర్చక పోతే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని తాటి వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పగిళ్ల వీరభద్రం, వీరబాబు, చీనా, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
విలేకరులు కావలెను
ఖమ్మం జిల్లాలో..
ఖమ్మం రూరల్, ఏన్కూరు, వేంసూర్
ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525

సూర్య www.suryaa.com
విలేకరులు కావలెను
ఖమ్మం జిల్లాలో..
ఖమ్మం రూరల్, ఏన్కూరు, వేంసూర్
ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525

సూర్య www.suryaa.com
విలేకరులు కావలెను
ఖమ్మం జిల్లాలో..
ఖమ్మం రూరల్, ఏన్కూరు, వేంసూర్
ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525